THE ANDHRA PATRIKA, MADRAS

4 పేజీలు వెల 1 అణా.

చేనేత పరిశ్రమకు ప్రభుత్వంవారి శాశ్వత రక్షణ: సాధ్యంకాదని మంత్రి కోటిరెడ్డిగారి ప్రకటన
—3 వ పేజీ

# ఆంధ్రపత్రిక

వంశధార ప్రాజెక్టును ప్రణాళికలో చేర్చాలని పబ్లిక్ వర్క్సు మంత్రికి విజ్ఞప్తి
—2 వ పేజీ

318689

Regd. No. M. 1118 సంపుటం 40 సంచిక 218 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సోమవారము 9-11-1953

# చిత్తూరుజిల్లాబోర్డుఉపాధ్యాయులసత్వరసహాయానికి50వేలు

## 'రాష్ట్రాభ్యుదయం ఇంజనీర్ల సామర్థ్యంపైనే ఆధారపడి ఉన్నది'

### ప్రభుత్వ ద్రవ్యాన్ని, శక్తిసామర్థ్యాలను వృధాచేయక ప్రణాళికలు అమలుపర్చాలని ఆర్థిక మంత్రి ఉద్బోధ

అనంతపురం, నవంబరు 8: రాష్ట్ర ఆర్థికమంత్రి, శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు, నిన్న సాయంకాలం స్థానిక ఇంజనీరింగు కళాశాల ఆంధ్రవిజ్ఞాన సమితివారు ఏర్పరచిన విజ్ఞానోత్సవాలను ప్రారంభిస్తూ, చిరకాలంగా పోరాడిన అనేకత్యాగాలు చేసి సంపాదించుకొన్న ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి, సమర్థులైన ఇంజనీర్లపైనే ఆధారపడి ఉన్నదని, ప్రభుత్వద్రవ్యము, శక్తి సామర్థ్యాలు వృధాకాకుండా ప్రాజెక్టులు, తదితర ప్రణాళికలు అమలుజరపవలసి ఉంటుందని హెచ్చరించారు.

విద్యార్థి యూనియన్ కార్యదర్శి సభకు అధ్యక్షత వహించారు కళాశాల ప్రిన్సిపాల్ గారు, మంత్రిగారికి స్వాగతమిస్తూ మంత్రిగారిని సభకు పరిచయంచేశారు

విశ్వనాథంగారు ప్రసంగిస్తూ యిలా అన్నారు

"చిరకాలము ఆంధ్రులు త్యాగము చేసి సంపాదించిన రాష్ట్రమునుయిక్క సంపదభివృద్ధులు ముఖ్యముగా ఇంజనీయర్లపై ఆధారపడియున్నది వివిధములగు నీతిప్రాజెక్టులు, ఇతర కార్యక్రమములు వారు విజ్ఞానయుతితో నిర్మించవలెను రాష్ట్రములో ప్రకృతి సంపద విరివిగా నున్నను అది సక్రమముగా ఉపయోగింపబడక నిర్లక్ష్యపరుపబడుటచే వానిని వినియోగించుకొనవలసిన పని మాత్రము రాష్ట్రముపై బడింది, వాటి నిర్వహణకు కావలసిన వసతులు ప్రభుత్వము కల్పించు నప్పటికి నిర్వహణ బాధ్యత ఇంజనీర్లపై ఆధారపడినది నిజాయతీగలిగి నిర్వహింప వలసినదిగా కోరుచున్నాను తుంగభద్రప్రాజెక్టుకు 9 కోట్లు అంచనా వేసినప్పటికిని అది ఘనగియునప్పటికి 25 కోట్లు అవుతున్నది ప్రభుత్వధనము వృథా కాకుండా చూచుట తమ ప్రథమ కర్తవ్యముగా వారు భావించవలెను" అని ఇంజనీయర్లుకూడున్న విద్యార్థులకు సలహా యిచ్చారు

భారతపార్లమెంటు డిప్యూటిస్పీకరు శ్రీయం అనంతశయనంగారు మాట్లాడుతూ విద్యార్థులు, ప్రభుత్వముకూడ, పూర్వకవుల రచనలు ప్రోత్సహించి వారి హితోపదేశములు ఆచరణలోకి వచ్చుటకు తోడ్పడవలెనియు, ప్రస్తుతము బాలబాలికలకు ఒకసరి విద్య భారము మూర్చవలసిన అగత్య మెంతేని గలదని శతకములు అమరము మొదలగునవి బోధింపకున్నచో విద్యార్థులకు భాషజ్ఞానమే లోపించు పరిస్థితి ఏర్పడిన దనియు కాబట్టి నీతియు క్రమశిక్షణపూర్వకవుల గ్రంథపఠనమును ప్రోత్సహించుట శ్రేయస్కరమని పలికియిచ్చారు

శ్రీ ఎస్ యస్ రామస్వామి గారు విజయనగర పూర్వరాజ్యమున ఆంధ్ర విజ్ఞానము అత్యున్నతిస్థితి నందుకొన్నదని అనాటిస్థాయి నందుకొనే పద్ధతులు ప్రయత్నింపవలెనని అన్నారు

శ్రీ విశ్వనాథం గారు అయిలు పెక్నాలజీ ఇన్‌స్టిట్యూటునకు వెళ్ళి అచట జరుగు కార్యక్రమమును తెలుసుకొన్నారు

నిన్న రాత్రి అనంతపురం ప్రజాసోషలిస్టుపార్టీ కార్యకర్తలు తమను సందర్శించిరి పత్రికలు ఎక్కువ చేసి సంస్థాగత కార్యక్రమము కొనసాగింప వలసినదిగా విశ్వనాథం గారు సలహాయిచ్చారు తాను మంత్రివర్గములో చేరుట అఖిలభారత ప్రజాసోషలిస్టు పార్టీవారి కనీస కార్యక్రమము నిర్వర్తించుటకే నని యు, పార్టీ నిచ్చిన్నమువకై కొందరు చేయు ప్రయత్నము విరమింపవలసినదని ఈ నెల మధ్యలో తాను ఆచార్య కృపాలినీగారని కలుసుకొని ముఖాముఖిగా వివరించిన తర్వాత అన్నియు చక్కబడవచ్చునని తెలియజేశారు

### అర్ట్సు కళాశాల విద్యార్థి సభలో ప్రసంగం

అనంతపురం అర్ట్సు కాలేజి హాస్టలు యూనియన్ వారు ఏర్పరచిన సభలో నిన్న సాయంకాలం ప్రసంగిస్తూ

(3 వ పేజీ చూడుడు)

## రాష్ట్రప్రభుత్వనిర్ణయం

### జీతాల బకాయిలచెల్లింపుకై పచ్చేవరం మరో 3 లక్షలు: తిమ్మారెడ్డిగారిప్రకటన

[ఆంధ్రపత్రిక విలేఖరి]

కర్నూలు, నవంబరు 8: చిత్తూరుజిల్లాబోర్డు యాజమాన్యంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బకాయి జీతాలు చెల్లించడానికి వీలుగా ప్రభుత్వం వెంటనే ఆ బోర్డుకు యాభై వేల రూపాయలు మంజూరుచేస్తూ వుత్తరువు లిచ్చిందని స్థానిక పరిపాలనాశాఖ మంత్రి పి తిమ్మారెడ్డిగారు నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నారు

ఈ విషయంగురించి ఆయన ఇంకా యిలా చెప్పారు:

"వచ్చేవారంలో ఆ జిల్లాబోర్డుకు మరోమూడులక్షలరూపాయలుమంజూరుచేయబడగలవు కరువునివారణకార్యక్రమాలు జరిపించిన పనంట్రాక్టర్లకు చెల్లించవలసిన మొత్తాలకు సంబంధించిన కొగిళాలు వచ్చేవారం పదిరోజులలో పరిశీలింప బడగలవు అతిరువాతి వారికి రావలసిన మొత్తాలు కూడా చెల్లింపబడగలవు ఈ విషయానికి సంబంధించిన కొగిళాలు రెవిన్యూ బోర్డునుంచి ప్రభుత్వానికి వచ్చినవి"

ఆ తరువాతి జిల్లాబోర్డుల ఆర్థిక పరిస్థితి గురించి ప్రస్తావిస్తూ కొన్ని జిల్లాబోర్డుల అధికారులు తమ ఆర్థికస్తోమతు పరిగ్గా గమనించకుండా డబ్బు ఖర్చు చెయ్యడంవల్ల జిల్లాబోర్డుల ఆర్థికపరిస్థితి ఎక్కడయాచినా అసంతృప్తికరంగా వున్నదన్నారు.

### సెషల్ ఆఫీసరుకు విజ్ఞప్తి

చిత్తూరు, నవంబరు 8: చిత్తూరు బోర్డు హైస్కూళ్లలో పనిచేసే కొందరు ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందీ సుమారు 50 మందికి పైగా నిన్నటి దినం స్పెషల్ ఆఫీసరు (కలెక్టరు) గారి యొద్దకు వెళ్లి సెప్టెంబరు, అక్టోబరు నెలలకు యింకనజీతాలు రాలేదనియు, అందువల్ల అన్ని హైస్కూళ్లలోను పని చేయుచుండు 600 పైగా గల ఉపాధ్యాయులున్ను 285 మంది గుమాస్తాలు మున్నగు ఇతర సిబ్బందిలున్ను వారి కష్టాలు అనుభవించుచున్నామని చెప్పుకొన్నారు

వారి కష్టాలు అన్నియు తెలుసుకనియు, ఇందునుగూర్చి ఆంధ్ర ప్రభుత్వమునకు రెండు మూడు దఫాలు విజ్ఞప్తి చేసివున్నా వనియు, త్వరలో ఉత్తరువులు వచ్చునని చెప్పి స్పెషల్ ఆఫీసరుగారు వారి అగచాట్లకు పానుభూతిని తెలిపినారు

చిత్తూరులోనుండు బంగారి జమీందారు హైస్కూలులోనున్ను సుమారు 60 మందికి పైగా ఉపాధ్యాయులు పెన్షనుబరు, అక్టోబరు నెలలకు జీతాలు రాక చెప్ప వలసికొని కష్టముల ననుభవించుచున్నారు

## న్యాయవాదవృత్తి గౌరవ ప్రతిపత్తుల అభివృద్ధి

### విజయవాడ న్యాయవాద సంఘంవారి స్వాగత సభలో విశ్వనాథంగారి హామీ

విజయవాడ, నవంబరు 7: న్యాయవాదవృత్తి స్థాయి పెంచడానికి, కోర్టుల వాతావరణంలోని కల్మషాన్ని పారద్రోలనేసి పవిత్ర మొనర్చడానికి, శాయశక్తులా కృషిచేస్తానని, రాష్ట్రప్రభుత్వ న్యాయశాఖామంత్రి, శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు యీ సంఘంవారు ఏర్పరచిన స్వాగతప్రశానికి సమాధానమిస్తూ చెప్పారు.

దేశంలో న్యాయవాద వృత్తి గౌరవ ప్రతిపత్తులకు పునరుద్ధరించాలని, న్యాయవాద సంఘం వారు తమ స్వాగతి పత్రంలో కోరారు

రాష్ట్ర ఆర్థికస్థితి గురించి, విశ్వనాథంగారు ముక్తసరిగా, రాష్ట్రం ఏర్పాటయ్యేటప్పుడు ఎదుర్కోవలసి వచ్చిందని ఇరిగేషన్ ప్రాజెక్టులవంటి ప్రతిఫలం లభించగల పనులకు అప్పు చేయడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని, విశ్వనాథం గారన్నారు.

ప్రభుత్వంతలపెట్టిన కార్యక్రమాలు త్వరలో పూర్తి అయ్యేలా చూడవలసిందుకు ప్రజలు ప్రభుత్వంతో సహకరిస్తూ కష్టపడి పని చేయాలని విజ్ఞప్తి చేశారు.

హైకోర్టును త్వరలో మద్రాసు నుంచి తరలించి, ఆంధ్రలో యేర్పాటు చేయాలని, న్యాయ, కార్య నిర్వహణ శాఖల విభజన త్వరగా జరిపించాలి గూడా, న్యాయవాద సంఘంవారు, తమ స్వాగతపత్రంలో అర్థించారు

### కాజలో రైల్వే హాల్టు స్టేషను

మంగళగిరి, నవంబరు 7: మంగళగిరి సంబూరులమధ్య "కాజ" అను పేరుతో నూతనంగా రైల్వే స్టేషను తెరవబడెను. ప్రస్తుతం ఇది హాల్టు స్టేషనుగా పని చేయు నని రైల్వే అధికారులు తెలియచేశారు (స్వ. వి)

## స్టేట్సుకౌన్సిలు

### అల్లూరి సత్యనారాయణరాజు గారికి స్థానం

కర్నూలు, నవంబరు 8 పంజేపరెడ్డిగారి ఆకస్మికమరణంతో ఖాళీ అయ్యిన ఉప ఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థిగా అల్లూరి సత్యనారాయణరాజు గారు నిన్న నైనా కాకినాడ పోలేదు ఆంధ్రరాష్ట్ర రాజ్యసభలో కొత్తగా కేటాయించబడిన మూడు స్థానాలలో ఒకదానికి ఎలిశెట్టి రామారెడ్డిగారిని అభ్యర్థిగా నియమించారు.

ప్రజా సోషలిస్టు పార్టీ తిలకేటమన్న అభ్యర్థుల పేర్లలో బొప్పిడి లింగరాజు, విజయనగరం మహారాణీగారల పేర్లు వినబడుతున్నవి

## లచ్చన్నగారికి వ్యవసాయ అటవీక శాఖలు

### ఆంధ్ర మంత్రివర్గ శాఖలలో స్వల్ప మార్పులు

కర్నూలు, నవంబరు 7: నేటి సాయంకాలం మంత్రిగా ప్రమాణం స్వీకరించిన గౌతు లచ్చన్నగారికి ఆంధ్ర ప్రభుత్వ వ్యవసాయం, అడవులు, మత్స్య సంపదభివృద్ధి, హరిజన సముద్ధరణ, మాజీసైనికుల పునరావాస కార్యక్రమశాఖలు కేటాయించబడినవి

ఈ అయిదుశాఖలలో అటవీ సంపద, మత్స్యసంపద, వ్యవసాయశాఖలు ఇంతవరకు మంత్రి తిమ్మారెడ్డి గారి ఆధ్వర్యంలో వుండేవి మంత్రి పంజేపయ్య గారు మిగతా రెండుశాఖలు అంటే హరిజన సముద్ధరణ, మాజీసైనికుల సముద్ధరణశాఖలు చూస్తూండేవారు. లచ్చన్నగారు మంత్రివర్గంలో చేరినందున జరిగిన ఈ ప్రభుత్వశాఖల పునర్విభజనతో పాటు మరో మార్పు కూడా జరిగింది ఇంతవరకు ఆర్థిక మంత్రి విశ్వనాథంగారు నిర్వహిస్తున్న వాణిజ్యసుంకాలశాఖ ఇప్పుడు మంత్రి ఎస్ టి పి. పట్టాభిరామారావుగారికి కేటాయించబడింది. మంత్రి పట్టాభిరామారావుగారు లోగడ చూస్తున్న శాఖలు ఇకముందుకూడా ఆయన ఆధ్వర్యంలో వే వుంటవి

గౌతు లచ్చన్నగారు మంత్రిగా నియమింపబడినట్లు రాజభవనంనుంచి నేటి సాయంకాలం వెలువడిన ప్రభుత్వప్రకటనలో యీలా వున్నది

"ముఖ్య మంత్రి సలహాననుసరించి గవర్నరు గౌతు లచ్చన్నగారిని ఆంధ్ర ప్రభుత్వమంత్రిగా నియమించారు."

లచ్చన్నగారి నియామకంతో ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వమంత్రుల సంఖ్య ఎనిమిదయింది మంత్రి లచ్చన్నగారి గౌరవార్థం నేడు ఉపముఖ్యమంత్రి పంజేపరెడ్డిగారు విందు చేయనున్నారు

### జీవిత విశేషాలు

శ్రీ కాకినాడజిల్లా బాలువలో 1909 ఆగస్టు 16 వ గౌతు లచ్చన్నగారు జన్మించారు 1930 లో చాలా చిన్న వయస్సులో (21 సంవత్సరాలు) లచ్చన్నగారు రాజకీయాలలో ప్రవేశించారు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని మొట్టమొదటిసారి కారాగారవాస శిక్ష అనుభవించారు 1931 లో కల్లు దుకాణాల ఎదుట పికెటింగ్ చేస్తూండగా పోలీసువారు ఆయనపై లాటిచార్జి చేశారు 1932 సహాయ నిరాకరణోద్యమములో పాల్గొని ఆరు నెలల శిక్ష అనుభవించారు ఆ తరవాత హరిజన సముదరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఉత్తర కోస్తాజిల్లాలో హరిజన సేవా సంఘం పెట్టుకొన్నారు కిసాన్ యాత్రికులను హరిజన యాత్రికులను పాల్గొన్నారు 1938 లో జమీందారీ రద్దు కార్యక్రమంలో పాల్గొని రంగాగారి సాయికి త్యాగ కృషి చేయ పూనారు రంగాగారు నడిపిన సేవసంస్థ రాజకీయ పాఠశాలల్లో 1934-1936 లో విద్యార్థ్యాసం చేశారు పలాపాలో 1940 లో కిసాన్ సహాసభ ఏర్పాటుచేశారు అనేకమార్లు జరిగిన ఘటనలలో ముందు పాలాలో పోలీసుకాల్పులు జరిగినవి 1940 లో లచ్చన్నగారు మరోసారి జైలుకువెళ్లారు 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు చట్టవిరుద్ధమైన రాజకీయ గ్రంథాలున్న చేరాలకి రాజమండ్రిలో అరెస్టుచేసి ఒక సంవత్సరం శిక్ష విధించారు 1930 నుంచి జిల్లాకాంగ్రెసు కార్యవర్గ సభ్యులుగా పని చేశారు 1951 వరకు జిలాకాంగ్రెసు కార్యదర్శిగా పని చేశారు 1946 నుంచి 1948 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు పరిషత్ కార్యదర్శిగా పనిచేశారు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో వున్న ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు వ్యతిరేకంగా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసును ఏర్పాటు చేశారు 1948 లో కార్మికులకు కేటాయించబడిన నియోజకవర్గంనుంచి మొదటిసారి ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిగా మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనారు 1951 లో పోంపెట నియోజకవర్గం నుంచి మద్రాసురాష్ట్ర శాసనసభకు కృషికర్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికైనారు అతిరువాతి మద్రాసు శాసనసభలో కృషికర్ పార్టికి చెందిన శాసనసభ్యులకు అధ్యక్షుడుగా ఎన్నికైనారు శ్రీ త్రివేదికి సలహా యివ్వడానికి ఏర్పాటుచేయబడిన విభిజనసంఘంలో కూడా ఆయన నియమించబడినారు.

మంత్రి లచ్చన్నగారు యీ నెలతొమ్మిదవతేది యిక్కడినుంచి విశాఖపట్టణం వెళ్ళి శ్రీ ప్రకాశం, పంజేపరెడ్డిగారలతో తాను ఇటీవల జరిపిన సమాలోచనలను రంగాగారికి ఎరుక పరుస్తారు అక్కడినుంచి ఆయన స్వస్థానమైన బాపట్లకు వెళతారు.

## రాష్ట్రాంధ్రలో తలపెట్టిన ప్రాజెక్టులు

### డిసెంబరులో ఉపముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

కర్నూలు, నవంబరు 8: ఆంధ్ర రాష్ట్రంలో అమలుపరుప బడనున్న నీటిపారుదల పారకల్యాల అభివృద్ధి ప్రణాళికలనుగురించి ప్లానింగ్ కమిషన్‌తో చర్చించడానికి ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు డిసెంబరు మొదటివారంలో ఢిల్లీకి వస్తున్నారు

పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి శ్రీ చక్రపాణి, చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణయ్యర్ గారలు కూడా అప్పుడు ఉపముఖ్యమంత్రి వెంట ఢిల్లీ వస్తారు

ఈ విషయంగురించి సంజీవరెడ్డిగారు ఆంధ్రపత్రిక విలేఖరితో ఇలా అన్నారు

"అన్ని ప్రాజెక్టులు ఒకేసారి అమలుజరపడం వాంఛనీయమే అయితే డబ్బు కావాలికదా? కనుక ఆర్థికసౌకర్యం మీదనే ఏ ప్రణాళికను ముందుఅమలు జరపాలనేది ఆధారపడివుంటుంది ఏమైనా కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపట్ల కొంచెం ఔదార్యం చూపించినట్లయితే ఈ పదిప్రణాళికలలో చాలా ఎక్కువ వాటిని అమలు జరిపే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం వుంటుంది"

వాటిలో కొన్ని పరిశీలనలుకూడా ఇంకా జరగలేదు అయితే తగినంత డబ్బువుంటే అదనంగా ఇంజనీర్లను నియమించి పరిశీలనలు త్వరగా పూర్తి చేయిస్తానని ఉపముఖ్యమంత్రి అన్నారు

ఢిల్లీవెళ్లి అక్కడ వారంరోజులుండి ఈ ప్రాజెక్టులను గురించి ప్లానింగ్ కమిషనుతో పూర్తి సంప్రదింపులు జరుపుతాను ఏమైనా ఇదంతా శాసనసభా బడ్జెట్ పరిశీలనకు సమావేశమయ్యేలోగా ఒక రూపానికి రాగలదు

కట్టడానికి డబ్బున్ని ప్రాజెక్టులు వచ్చేయేడు ప్రారంభించ కొగలవట

### కడపజిల్లాలో జాతీయ వికాస ప్రణాళిక

కడప, నవంబరు 8: ఈ జిల్లాలో బాగా వెనుకబడి వున్న బద్వేలు, సిద్ధవటం తాలూకాల్లో జాతీయ వికాస ప్రణాళికను అమలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతూ బి రామారెడ్డిగారు విజ్ఞప్తి చేస్తున్నారు

సిద్ధవటం తాలూకా ఓబులంలోయలో, యిటీవల వర్షాలవల్ల చెరువులు గండ్లు పడ్డాయని, వెంటనే తగు చర్య తీసుకొని గండ్లు పూడ్చించాలి

## స్టేట్సుకౌన్సిలుకు ప్రజాసోషలిస్టు పార్టీఅభ్యర్థిని నిర్ణయించే బాధ్యత

### విశ్వనాథంగారికి వదలివేస్తూ కార్యవర్గ తీర్మానం

విజయవాడ, నవంబరు 7: ఆంధ్ర ప్రజా సోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశం, యీ మధ్యాహ్నం పార్టీ అధ్యక్షులగు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతన ట్రావెలర్స్ బంగళాలో జరిగినది గంటసేపు చర్చ జరిపిన పిమ్మట స్టేట్సు కౌన్సిలుకు ప్రజా సోషలిస్టుపార్టీ అభ్యర్థిని, శ్రీ ప్రకాశం, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ లచ్చన్న గారలతో సంప్రతించి నియమించే అధికారం శ్రీ విశ్వనాథం గారికియిస్తూ, ఏకగ్రీవంగా తీర్మానం చేశారు

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గ సభ్యులు 30 మందిలోనూ, 5 గురు, కాసేపు సభలో ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యులు 18 మందిలో ముగ్గురు మాత్రమే, యీ సమావేశానికి హాజరైనారు పార్టీ కార్యదర్శి శ్రీ పి వి జి రాజుగారు సమావేశానికి హాజరైనారు

సమావేశానంతరం, శ్రీ విశ్వనాథంగారు, కనకదుర్గ గుడికి మల్లేశ్వరస్వామి ఆలయానికి వెళ్ళి వచ్చారు.

మద్రాసు ప్రయాణాన్ని విరమించుకొని, విశ్వనాథం గారు కర్నూలు వెళ్లారు (పి టి ఐ)

సమావేశానికి హాజరైనవారిలో శ్రీయుతులు పసల సూర్యచంద్రరావు, నడింపల్లి వరసింహారావు, యం యల్ ఏలు, కొమ్మారెడ్డి సూర్యనారాయణ (పార్లమెంటు సభ్యుడు), యస్ నాగప్ప, గొట్టిముక్కల రామచంద్రరాజు, బి వి జి లింగరాజు, గోకరాజు శ్రీ రామరాజు, వీరమాచనేని వెంకటనారాయణగారలు ఉన్నారు

తమపార్టీ అభ్యర్థిగా నిర్ణయింపదలచుకున్న ఒక్కరికి గాను 15 మంది దరఖాస్తుదారులున్నారని తెలుస్తున్నది

### 'మంత్రిపదవికి రాజీనామా ఇవ్వాలి'

#### విశ్వనాథంగారికి కృపలానీ పంపిన లేఖ

విశాఖపట్టణం, నవంబరు 8: అఖిలభారత ప్రజాసోషలిస్టు కార్యవర్గంలో మోదించిన తీర్మానం పూర్తి పాఠమును లేఖలో పొందుపరచి, పార్టీనాయకుడు ఆచార్య కృపలానీ ప్రత్యేక దూత ద్వారా, శ్రీ విశ్వనాథంగారికి పంపినట్లు, శ్రీ విశ్వనాథంగారు, ప్రజా సోషలిస్టు పార్టీలో ఉండదలచుకొంటే, మంత్రి వర్గంనుండి రాజీనామాయివ్వడం తప్ప మార్గాంతరం లేదని తీర్మానం స్పష్టపరచినట్లు నేడిక్కడ తెలియవచ్చింది

## భద్రాద్రి రామునిబంగారు ఆభరణాల విక్రయం

### హైద్రాబాదు ప్రభుత్వానికి ఆ డబ్బు అప్పుగా ఇవ్వాలని అధికారుల నిర్ణయం

భద్రాచలం, నవంబరు 7 ఖమ్మం మెట్టు జిల్లా కలెక్టరు శ్రీ జార్జిపిభూగారు భద్రాద్రి శ్రీ రాము దేవస్థానం అధ్యక్షుడు, బూర్గంపాడు తహసీల్దారులతో కలసివచ్చి, భద్రాద్రి శ్రీ రాముని ఆభరణాలు కరగించగా లభించిన 750 తులముల బంగారమును హైద్రాబాదుకు తరలించుకొని వెళ్ళారు కరగింపబడిన ఆభరణాలు పాతవని ప్రస్తుతం ఉపయోగింపబడుట లేదని అనిగాక, యిలాంటి ఆభరణాలు సమానాకు రెండు, మూడుగూడా ఉన్నవని, అందుకే వీటిని కరగించి, అమ్మివేయాటకు నిశ్చయించారని తెలిసింది ఈబంగారం అమ్మగా వచ్చినడబ్బును, హైద్రాబాదు ప్రభుత్వానికి చిన్న చిన్న ప్రాజెక్టుల నిర్మాణంకుగాను 6/- వడీ చొప్పున పదేళ్ల వాయిదామీదఅప్పు యిస్తారట. ఉత్సవాల సమయానికి అనగా 1954 ఏప్రిల్ నాటికి, యీ సొమ్ముపై వడ్డీమాత్రంలో రు 800/-లు రాగలదని అంచనా ఈ ఆభరణాలలో చాలా పురాతనమైనవి, అక్కన్న, మాదన్న, రామదాసుకాలం నాటివి ఉన్నవని తెలుస్తున్నది

### పార్టీ కార్యకర్తల సభలో విశ్వనాథంగారి ప్రసంగం

విజయవాడ, నవంబరు 7: ఆంధ్ర ప్రజా సోషలిస్టుకమిటీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఈ సాయంత్రం స్థానిక ట్రావెలర్సు బంగళాలో ప్రజా సోషలిస్టుపార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు (స్వ వి)

## బర్మాలోని చైనా గెరిల్లాలకుస్వస్తి

### తొలిజట్టు ప్రయాణం

కాచిలెక్ (ఈశాన్య బర్మా), నవంబరు 8 బర్మా నుంచి 2 వేల మంది కొమింటాంగ్ గెరిల్లాలను ఉపసంహరించే కార్యక్రమం ఈ వేళ ప్రారంభమయింది కొమింటాంగ్ చీనా జనరల్ లీక్సువాన్ నాయకత్వాన 50 మంది గెరిల్లాలు నేడు తొలిజట్టుగా బయలుదేరారు రోజుకు 150 మంది గెరిల్లాలను ఈ కార్యక్రమం ప్రకారం బర్మానుంచి బాపిచేయవ సివున్నది

1949 నుంచీ కొమింటాంగ్ గెరిల్లాలు బర్మాలో ఆగడం చేస్తూనే ఉన్నారు మొత్తం 12 వేల మందిలో 2 వేల మందిని బాపి చేయటానికీ, మిగిలినవారికి ఎటువంటిసహాయము చేయకుండుటకు పార్లమెంటు ప్రభుత్వం హామీ ఇచ్చింది.

అయితే విన బర్మా ప్రభుత్వోద్యోగి ఒకరు దీనిపట్ల సందేహం వెల్లడించారు

కర్నూలు, నవంబరు 8: గోదావరి వరదబాధితుల పహాయనిధి (గవర్నరు) కి నిన్నటితో చేరిన విరాళాల మొత్తం రు 164862-13-0 లు. అయి వున్నది.

## త్వరలో భారతరాజధానికి సింహళ ప్రధాని ఆగమనం

### వివిధసమస్యలపై నెహ్రూతో చర్చించే ఉద్దేశం

కొలంబో, నవంబరు 7: త్వరలో నే భారత ప్రధాని నెహ్రూతనకలుసుకుని సింహళ, భారత సమస్యలను తాను చర్చించదలచినట్లు సింహళ ప్రధాని కొత్తేలవాలా పేడిక్కడ ఆహారదినపత్రికా సంఘ సమావేశంలో మాట్లాడుతూ సూచించారు: భారతసింహళ ప్రజలకు సేవచేసేనిమిత్తం, ఆగ్నేయాసియాలోని ఆ మహాతీర మూనవుడిని తాను కలుసుకోదలచినట్లు ఆయన తెలియజేశారు అన్ని సమస్యలనూ పరిష్కరించటానికి తాను ఒక పారికన్నా ఎక్కువగానే ఢిల్లీకి వెళ్లారాలసివుంటుందని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో భారత హైకమిషనర్ పి సి దేశాయ్, పాకిస్థాన్ హైకమిషనర్ హాజీ అబ్దుల్ షకూర్ సేట్ కూడ పాల్గొన్నారు

ఐక్యరాజ్యసమితి అధ్యక్షురాలు విజయలక్ష్మీపండిట్ జనవరిలో సింహళంలో దిగవచ్చునని తెలియజేశారు.

## 'ఇతర దేశాలకు నూరేళ్లు పట్టిన పనినిమనంపదేళ్లలోసాధించాలి'

### —ఇంజనీర్లకు నెహ్రూ ఉద్బోధ

సంగాల్, నవంబర్ 8 "ఇతర దేశాలు నూరేళ్లలో సాధించిన పనిని మనం పదిసంవత్సరాలలోనే సాధించదలచుకున్నాము భారతదేశం ఘనకార్యాలను సాధించలేకపోతే కూలిపోతుంది," అని భారతప్రధాని నెహ్రూ నేడిక్కడ భక్రా-నంగాల్ ప్రాజక్టు ఇంజనీర్ల ఇతర ఉద్యోగులతో గోష్ఠి జరుపుతూ హెచ్చరిక చేశారు

నవభారత నిర్మాణం సత్వరంగా జరపటం మన ఆశయమే అయినప్పటికీ, ఆ తొందరపాటువల్ల సామర్థ్యం దెబ్బ తినరాదనీ, ఇంజనీర్లు స్వతంత్రంతో పని చేయాలనీ నెహ్రూ హెచ్చరించారు.

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు
S No 6173/53
వాదులు మ్యూచియల్ ట్రేడర్సు
ప్రతివాది: వి. యస్ స్వామి
అగ్రిమెంటులోహామీ రు 246-7 6 రాబట్టుటకు దావాలైన వైదావా 11 జడ్జిగారియెదుట అఖరు విచారణకై 11 11-53 తేది ఉ 11 గంటకు వాయిదా వేయబడినది.
ఎ యస్ రాజగోపాలన్,
వాదుల అడ్వకేటు-
మద్రాసు, 7 10-53

తెనాలి అడిషనల్ సబ్ కోర్టులో
O S 148/53
వాది: బొమ్మరాజు చిరంజీవరావు
ప్రతివాది అంకరాజు రామలింగేశ్వరరావు భార్య కృష్ణవేణమ్మ సాః నికింద్రబాద్, శేషవలందంది
వాది తరపు నోటీసు
వ్యయింటు షెడ్యూలు దావాలా ఆస్తి స్వాధీనం, గత, మధ్య వలసాయములు వగైరాలు నిమిత్తం దావా చేయగా ప్రతివాది నోటీసు నిమిత్తం ది 14-11-53 తేదికి వాయిదా వెసినారు గమక ప్రతివాదిపై వాయిదా రోజున హాజరుఅయి తన ఆక్షేపణలను తెలియపర్చుకోవలెనని ప్రతివాది వారోక్షమందు తదవరి వుత్తరవులు పొందబడునని తెలియచేయడమయినది
తెనాలి } కోటంరాజు కృష్ణరావు,
31-10-1953 } వాది తరఫ అడ్వకేట్

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు
దావా నెం 4445/53
వాది: శాలంకి వెంకటనారాయణచెటి
ప్రతివాదులు మాం కృష్ణగు వగైరా,
I మచ్చువల్లి లక్ష్మమ్మకు, వీరంగి కొత్తకోట, విశ్వరుబల్లా 2 మేడాచన వెంకటపతలం చెట్టికి, ఎనమలవూడి, మైమూరుపేటకు.
రు 472-లు, ఖర్చులు రాబట్టుటకు మీరిరువురు 2, 3 ప్రతివాదులుగా చేర్చబడినారియు, యీదావా ది 13-11 53 ఉ 11 గంటలకు 2 వ జడ్జిగారియెదుటకు వాయిదా వేయబడినదనియు, మీరు హాజరుకావంత ఎక్సుపార్టీగా విచారించి తీర్మానించబడునయు, యీ నోటీసు Substituted Service Orders ప్రకారం యివ్వబడినదనియు తెలుసుకొనేది
కే. కుప్పస్వామి, ఎం ఏ బియల్
వాది అడ్వకేటు


తక్కువ ధరకి...
ఎక్కువైన బేటరీని కొనండి.

క్రొత్త బేటరీ కొనేటప్పుడు మీరు స్టాండర్డు బేటరీలు ఎందుకు కొంటారో కారణాలు.
1 తక్కువ ధర 2 ఎక్కువ మన్నిక
3 పూర్తి గ్యారంటీ
4 మేలైన తయారీ
5 మనూరు అన్ని క్రొత్త కార్లకు అమర్చబడుతుంది
స్టాండర్డ్ బేటరీలు
రిజిస్టర్డుదారు:
ఎడిసన్ అండ్ కంపెనీ లిమిటెడ్
154 మౌంట్ రోడ్ మద్రాసు 2
బ్రాంచీలు: బెంగుళూరు పళ్లింగ్‌టన్ (పింగిరి) మరియు కొయంబత్తూరు STB 3629

DIVALI CONCESSION
AT LESS THAN HALF PRICES
Wrist watches made by famous Swiss factories.
WRIST WATCH,
Pocket Watch
Time Piece. Each
Guaranteed 5 Years

| | | |
|---|---|---|
| Pocket Watch (Austria) | 24/- | 10/- |
| Foreign Alarm Timepiece | 30/- | 14/- |
| Superior Alarm Timepiece | 35/- | 16/- |

No. 201 Size 7
15 Jewels Rolled Gold 72/- 36/-
15 Jewels „ 20 microns 80/- 40/-

No. 202 Size 10½
15 Jewels Waterproof 80/- 38/-
17 Jewels Waterproof 96/- 44/-
21 Jewels Waterproof 120/- 60/-

No. 203 Size 8
6 J chrome case Miraj 42/- 20/-
6 Jewels Rolled Gold 52/- 25/-
15 Jewels Rolled Gold 70/- 32/-

H DAVID Co
Post Box No 11424, Calcutta


# రేపల్లెలో చేనేతసత్యాగ్రహం

## స్థానికఅధికారులతో జిల్లాకలెక్టర్ సంప్రదింపులు

రేపల్లె, నవంబరు 5: రేపల్లె తాలూకా చేనేత కాంగ్రెసు సత్యాగ్రహులు నిన్న 8 జట్లుగా రేపల్లె తాలూకా ఆఫీసుముందరా వారిని స్థానిక పోలీసువారు తాలూకా ఆఫీసుకు 200 గజములదూరము అవతలగా తీసుకొని పోయి వదలివేశారు. 144 సెక్షను అమలులో యున్నందున తాలూకాకు చుట్టు ప్రక్కల జనము గుమికూడకుండా పోలీసువారు కట్టుదిట్టము చేస్తున్నారు తాలూకా చేనేత కాంగ్రెసు కార్యదర్శిని మరి నలుగురిని పోలీసువారు అరెస్టు చేశారు. 15 రోజులు రిమాండులో ఉంచుటకు మేజస్ట్రేటు గారు ఉత్తర్వు చేశారు మొదటిమీద సత్యాగ్రహం శాంతియుతంగా జరుగుతున్నది

మొన్న కొయంబత్తూరు జిల్లాకలెక్టరుగారున్నూ జిల్లా పోలీసు సూపరింటెండెంటుగారున్నూ యిచ్చటికివచ్చి యిచ్చట జరుగుచున్న చేనేతవారి సత్యాగ్రహము విషయమై స్థానిక పుర్యోగులతో సంప్రదింపులు జరిపినట్లు తెలిసినది

ఈవుదయం తెనాలి డిప్యూటీ కలెక్టరు శ్రీ జోకబుగారు, రాష్ట్ర చేనేత కాంగ్రెసు ఆర్గనైజింగ్ కార్యదర్శి అక్కల కోటయ్య గారిని యిచ్చట జరుగుచున్న సత్యాగ్రహవుద్యమమును ఆంధ్ర ప్రభుత్వము చేనేత పారిశ్రామికుల రక్షణ నిమిత్తం నిన్న చేసిన ప్రతిపాదనల దృష్ట్యా, నిలువదల చేయవలసినదిగా కోరినట్లున్నూ వారు అందులకు అంగీకరించినట్లు తెలియవచ్చినది.

### మిల్లుబట్టల దిగుమతి నిషేధించాలని సూచన

ఆంధ్ర మంత్రి చేనేత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ప్రకట కోటయ్యగారు ఇచ్చట రేపల్లె తాలూకా చేనేత కాంగ్రెసు వారి చే వడుపబడుచున్న సత్యాగ్రహ సందర్భములో ఇచ్చటికి వచ్చారు వంటచే చీరలు, ధోవతులు చేనేత పరిశ్రమకు కేటాయించవలసినదిగా ఆంధ్రప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వమునకు ప్రాసినందుకు శ్రీ కోటయ్యగారు తన కృతజ్ఞతను పలికిబుచ్చారు. అట్లు కేంద్ర ప్రభుత్వము చేయలోపున నిల్వవున్న చేనేతవస్త్రములను అమ్ముకొనుటకు వీలుగా ఆంధ్ర రాష్ట్రమునకు మిల్లుబట్టలు రాకుండా చేయవలసినదిగా ఆంధ్ర ప్రభుత్వము కేంద్రప్రభుత్వమును అడుగవలెనని సూచించారు ఆంధ్ర ప్రభుత్వము చేనేతపారిశ్రామికుల పోషణ నిమిత్తం తెదపబడ్డేశించిన గంజికేంద్రములవల చేనేత పారిశ్రామికులకు ఎట్టి ప్రయోజనము కలుగదనిన్నీ, గంజికేంద్రములకు ధనముతో సమిష్టి చేనేతకేంద్రములను ఏర్పాటుచేసి పనిలేని చేనేతవారికి పనికల్పించి జీవనభృతి వారికి ఇచ్చిన బాగుండునని శ్రీ కోటయ్యగారు అన్నారు.

రేపల్లె తాలూకా చేనేత కాంగ్రెసు కార్యదర్శి జొన్నాదుల జటపతిరావుగారు 'ఏకత్రుద్యమమును పొగించుటకై చేనేతకాంగ్రెసు వాయకులతో కమ్యూనిస్టులు సంప్రదింపులు జరుపుచున్నారని కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలు నిరాధారములని, ప్రజాస్వామికశక్తులను బలహీనపర్చాలని తాత్రియపడుచున్న కమ్యూనిస్టులు, తదితరులతో కలిసి చేనేతకాంగ్రెసుగా వ్యవహరించడం జరగదని' తెలియజేశారు.

## రాయలసీమ మహాజనసభ కార్యవర్గం

### ఈ నెల 15 న కడపలో సమావేశం

కర్నూలు, నవంబరు 5: రాయలసీమ మహాజన కార్యవర్గ సమావేశం కడపలోని ట్రాన్సిలర్సు బంగళాలో యీ నెల 15 వ తేదీ పాయంకాలం మూడు గంటలకు జరుగుతుంది కర్నూలులో నే ఆంధ్ర రాజధాని ఇక ముందు కూడా వుంచే విషయం, రాయలసీమ మహాజనసభకు, రాయలసీమ మహాసభను కలిపి ఒకే సంఘంగా యేర్పాటుచేసే విషయంవంటి ముఖ్య సమస్యలు ఆ సమావేశంలో పరిశీలించబడగలవని రాయలసీమ మహాజనసభ అధ్యక్షుడు ఎమ్ కె వి రెడ్డిగారు వ్రాస్తున్నారు

### పురపాలకసంఘాల టవున్ పానింగ్ ప్రణాళికలు

కర్నూలు, నవంబరు 5: తెనాలి పురపాలక సంఘంవారు శివాజీనగర్, టాగూర్ నగర్, సత్యనారాయణపురం, బుల్లెయ్య చౌదరిపేట, అంజనేయనగర్, వాకాబ్ పేటలకు సంబంధించిన టవున్ ప్లానింగ్ ప్రణాళికలను, ఆ మున్సిపల్ ఆవరణలోని ఇతర ప్రాంతాలకు సంబంధించిన టవున్ ప్లానింగ్ ప్రణాళికలను తయారు చేసి ప్రభుత్వానికి పంపించే గడువు డిసెంబరు 31 వరకు పొడిగించుతూ ప్రభుత్వం ఉత్తరువు లిచ్చింది ఇదివిధంగా చిత్తూరు పురపాలక సంఘానికి 1954 మార్చి 31 వరకు ప్రభుత్వం గడువు ఇచ్చినది

## భీమవరం తాలూకా స్కౌట్ సంఘం

భీమవరం, నవంబరు 2: తాలూకా స్కౌటు వాయకుల, ఉపాధ్యాయుల సమావేశం శ్రీ వి వి. అప్పయ్యగారి అధ్యక్షతన కళాశాల ఆవరణలో జరిగెను శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, టి యస్ కర్మగార్లు స్కౌటు వుద్యమ అవశ్యకత వివరించారు పిదప తాలూకా భారత స్కౌట్సు అండ్ గైడ్సు సంఘం యేర్పరచారు.

శ్రీయుతులు ఇ. లక్ష్మీబాబరావు అధ్యక్షులు, యస్ వెంకట్రామయ్య, వి వి అప్పయ్య, జి గోవిందరాజులు, జి జగన్నాథరాజుగార్లు ఉపాధ్యక్షులు, యం. కృష్ణరావు, యం జి పోతయాజులు పంయుక్త కార్యదర్శులు, టి విశ్వేశ్వరరావు కోశాధికారి, వి సుబ్బరాజు కార్యవర్గ అధ్యక్షులు

ఒక స్కౌటు శిక్షణకేంద్రం పడమాలని తీర్మానించారు.

## గుంటూరులో ఎగ్జిబిషన్ పక్షప్రదర్శన

గుంటూరు, నవంబరు 5: పట్టణ పురపాలక సంఘంవారి ఎగ్జిబిషన్ మరియు ఇండస్ట్రియల్ కమిటీ సమావేశం ఛైయర్మన్ శ్రీమతి తాయారమ్మగారి అధ్యక్షతన నిన్న జరిగినది కమిటీలో 47 మంది సభ్యులను చేర్చుకున్నారు

ప్రదర్శనం జనవరి 1954 లో గాంధీ పార్కులో జరపాలని నిర్ణయించారు. దీని నిర్వహణకు నిలువదలు తయారుచేయుటకు గాను ముగురు సభ్యులతో ఒక ఉపసంఘం ఎన్నుకున్నారు

## రాజంపేట తాలూకాలో కలరా నిర్మూలన

రాజంపేట, నవంబరు 2 తాలూకాలో కలరావ్యాధి నిర్మూలనకు తాలూకా కాంగ్రెసు యువజన కాంగ్రెసువారు చాలా కృషి చేస్తున్నారు గూడూస్ యింజక్షన్లు, డబ్బు సేకరిస్తున్నారు వ్యాధి పోకడ లీడ కుటుంబాలకు భోజన వసతుపాయం చేస్తున్నారు ఇంజక్షను యిచ్చే పరికరాలు డాక్టర్లకు ప్రభుత్వం పరభరా చేయాలని ప్రజలు కోరుతున్నారు (స్వ వి)

## ఉస్మానియా విద్యార్థుల సమ్మె

వరంగల్లు, నవంబర్ 3: హైదరాబాద్ విద్యార్థి యూనియన్ ఆధ్వర్యం మేరకు వరంగల్ ఉస్మానియా కళాశాల విద్యార్థుల జాబితా 500 మంది నేడు సమ్మెచేశారు. లక్ష్మీలో విశ్వవిద్యాలయ విద్యార్థులపై కాల్పులు జరిపినందుకు నిరసనగా ఈ సమ్మె ఉద్దేశింపబడింది (స్వ వి)

## కార్పొరేషన్ బ్యాండు

మద్రాసు, నవంబరు 7 కార్పొరేషను బ్యాండు మేళం 8 వ తేదీ పాయంత్రం 6 6 గంటల మధ్య కోడంపేట ప్రభుత్వ వ్యవసాయ పనంలోను, 9 వ తేదీ మెరీనా ఐ జి ఆఫీసు కెదురుగాను 10 వ తేదీ మింట్ వీధి జ్యాయస్ పార్కు కెదురుగాను 11 తండయార్పేట త్యాగరాయ చెట్టి పార్కు దగ్గిర 12 వ, జాతీయరావు ఘాట్ లోను 13 మెరీనా సెంట్ జార్జ్ వద్ద 14 జాతీయరావు ఘాట్ వద్ద కచేరీ జరుపుతారు.

## ఆంధ్రదేశ క్షేమం దృష్ట్యా రాజధాని మారితీరాలి

### శాసనసభ్యులకు శ్రీ బంకా చినరామప్పగారి విజ్ఞప్తి

ఉరవకొండ, నవంబరు 2: ఆంధ్ర దేశ క్షేమందృష్ట్యా విధిపక్షాల శాసన సభ్యులు తీవ్ర కృషి చేసి రాజధానిని విజయవాడ-గుంటూరులకు మార్చితీరాలని శ్రీ బంకా చినరామప్పగారు విజ్ఞప్తి చేస్తున్నారు

ఇది తాత్కాలిక రాజధాని గాదనీ, నెహ్రూపండితుడు విశాలాంధ్ర నిధానాన్ని నిరసిస్తూవుండగా తెంజెళ్లలో విశాలాంధ్ర లభించగలదని ఆశయకు లవడం అర్థరహితమనీ, శాసనసభ నిర్ణయం సిఫార్సును పరిగణిస్తామని మంత్రుల ప్రకటనడం, రాజ్యాంగానికీ, నెహ్రూ యిచ్చిన వాగ్దానాలకీ విరుద్ధమనీ, విజయవాడ-గుంటూరుల ప్రాముఖ్యతకు నిరసించనవలసిన అవశ్యకత లేదనీ, ప్రజాభిప్రాయం ధిక్కరించి న్యూయార్కును కాదని వాషింగ్టనును రాజధానిగా నిర్ణయించినా న్యూయార్కుకన్నా ఎలా తిక్కువస్థాయిలో వున్నదో అలానే మనకూ అన్వయించవచ్చునీ వారు తెను విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

## తాత్కాలిక రాజధాని

### విశాలాంధ్ర మహాసభ కార్యవర్గ సభ్యుని విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 7. ఆంధ్ర రాష్ట్ర తాత్కాలిక రాజధానిని కర్నూలు నుంచి కదిలించే ప్రమేయం పెట్టుకోబడ్డదని విశాలాంధ్ర మహాసభ కార్యవర్గ సభ్యులు డాక్టరు కె రంగారావుగారు సర్కారు విజ్ఞప్తి చేశారు

ఇంతకన్నా నవతరమైన మరొక స్థలానికి తాత్కాలిక రాజధానిని మార్చే ప్రయత్నాన్ని బలపరిచే బగుబుం విశాలాంధ్ర శాశ్వత రాజధానిని హైదరాబాదులో నెలకొల్పడానికి తగిన సంకల్ప సమ్మేళనాన్ని త్వరితి పరచవలసిందిగా కూడ అయన తన ప్రకటనలో ఆంధ్ర మనోజనులను కోరారు.

## కర్నూలు నిర్ణయం మార్చరాదు

ఉరవకొండ, నవంబరు 8 తాలూకా కాంగ్రెసు కార్యవరంవారు బంగారు రామిరెడ్డిగారి అధ్యక్షతన అక్టోబరు 31 వ సమావేశమై కర్నూలు నిర్ణయం ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చరాదనీ, ప్రాథమిక చేనేతవారి గంజికేంద్రం మూసివేయరాదనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

## 'త్వరలో గుంటూరు రాజధాని కాగలదు'

### ఆంధ్ర క్రైస్తవ కళాశాల ప్రిన్సిపాల్ ఆశాభావం,

గుంటూరు, నవంబరు 6: "ఆంధ్ర రాజధాని నగరంగా విలపిల్లలవలెనే అధ్వర్యం కొద్దిలో తప్పిపోయింది ఇంతి మంది ప్రతినిధులు యిక్కడ సమావేశమవడం యీ పట్టణ ప్రాముఖ్యతను సూచిస్తున్నది వర్తక వాణిజ్యాలకు ప్రధానకేంద్రమైన గుంటూరు, త్వరలో రాజధానికాగలదని" శ్రీ టి. యస్ పాల్స్ (ఆంధ్ర క్రైస్తవ కళాశాల ప్రిన్సిపాల్) గారు కళాశాల అసెంబ్లీహాలులో నిన్న సమావేశమైన భారతి పాకిస్థాన్ క్రైస్తవ కౌన్సిల్ 22 వ సమావేశంలో ప్రసంగిస్తూ తనఆశాభావం ప్రకటించారు.

రైట్ రెవరెండ్ ఎస్ కె హెమాండెల్ (హైదరాబాదు) అధ్యక్షత వహించారు శ్రీయుతులు బి. ఎల్ బల్లియారాం, రెవరెండ్ పాల్ రామేశం, క్యానన్ యస్ యస్. క్లార్క్ గార్లు స్వాగతార్థం ప్రార్థనలు జరుపబడినవి డా టి. యస్ పాల్స్ (కళాశాల ప్రిన్సిపాల్) డా గోపాల్ (ఆంధ్రబాధరణ చర్చి క్రిస్టియన్ కౌన్సిల్) గార్లు ప్రతినిధుల పాత్రను వివరించారు

శ్రీ పాల్స్ గారు ప్రసంగిస్తూ ఇంతి మంది ప్రతినిధులు సమావేశమవడం ఈ పట్టణప్రాముఖ్యతను సూచిస్తున్నదనీ, ఆంధ్ర జనాభా కొలదిసేపు అవకాశం కొద్దిలో తప్పినదనీ, విద్యాం, పొగాకు మిరపకాయ విరివిగావుత్పత్తిచేస్తూ ప్రధాన వాణిజ్యకేంద్రమై ఆశేకవిద్యాలయాలు కలిగివున్న యీ పట్టణం త్వరలో రాజధానికాగలదని తను ఆశాభావం వెల్లడించారు పిదప జిల్లాలో మిషనరీల కార్యకలాపాలు వివరించారు.

శ్రీ గోపాల్ ప్రసంగిస్తూ క్రింది తరగతులనుంచి మతంమార్చడం కొంతవరకు నిరోధించబడిందనీ పై తరగతుల నుంచి పుష్కలంగా ముందుకొస్తున్నారనీ అన్నారు. చర్చీలు విరివిగా స్థాపించుటవ్యాప్తి కార్యాన్నిస్తుల ప్రచారాన్నధికట్టవచ్చునన్నారు

శ్రీ ఆర్. బి మాణిక్యం (తూర్పు ఆసియా మిషనరీకౌన్సిల్ కార్యదర్శి) ఆల్ ఫ్రెడ్ డిమార్ (ఉత్తరఅమెరికా గారలు సుహృద్భావ సందేశం తెలిపారు

శ్రీ ఎ యం బాబు సాయంకాలపు ప్రార్థనలు జరిపారు మొత్తం 137 మంది ప్రతినిధులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి పాల్గొన్నారు.

## భారత దేశానికి ఉపరాజధాని

### శ్రీ అనంతశయనం అయ్యంగారి సూచన

కర్నూలు, నవంబరు 5: ఉత్తర దక్షిణ భారత దేశాలమధ్య ఇతోధిక సన్నిహిత సంబంధాలు నెలకొల్పడానికి వీలుగా కేంద్రప్రభుత్వాని కొక ఉపరాజధాని నెలకొల్పడం అవసరమని ప్రజాసభ డిప్యూటీ స్పీకరు శ్రీ ఎమ్ అనంతశయనం అయ్యంగారి పేడిక్కడ అన్నారు హైదరాబాదు విశాలాంధ్రకు రాజధాని కొనడానికి అవరోధ మేర్పడకుండా హైదరాబాదులో కేంద్రప్రభుత్వం ఉపరాజధాని నెలకొల్పితే బాగుంటుందని కూడా ఆయన పేడిక్కడ సూచించారు హైదరాబాదులో యిటీవల తాను చేసిన ఒక ప్రకటనను వివరిస్తూ శ్రీ అనంతశయనం అయ్యంగారు ప్రత్యేకవి లేఖరుల సమావేశంలో ఈ విధ ఇలా అన్నారు:

"భారతి దేశానికి హైదరాబాదులో ఉపరాజధాని నెలకొల్పవలసిన విషయానికి సమస్త ప్రాముఖ్యం ఇవ్వడం లేదు కేంద్రమంత్రి విధం కొంతకాలం పాటుండి పని చేయడానికి వీలైన ముగొక పటణాన్ని దక్షిణ భారతంలో ఉపరాజధానిగా ఎన్నుకొనవచ్చు. లేగడ మద్రాసు రాష్ట్రప్రభుత్వంలాగా కేంద్రమంత్రి వర్గం కొన్ని శాఖా కార్యాలయంతో ఉండకుండలం, వెంకుమీరువంటి ఏకో ఒక చల్లటిప్రాంతంలో కొంతకాలం వుండి పనిచేసుకొచ్చు ఉత్తర, దక్షిణ భారతదేశాలమధ్య యిరోధక సన్నిహిత సంబంధాలు పెంపొందే అవకాశాలు కలిగించాలి ప్రత్యేక ద్రవిడస్థాన కావలసిన బాధ్యతారహిత నినాదాలద్వారా యిటువంటి ఏర్పాటుచాలా అవసరం ఒక వేళ హైదరాబాదులో కేంద్రప్రభుత్వ ఉపరాజధాని నెలకొల్పినా కూడా, విశాలాంధ్ర ఏర్పాటుచేసే దానికి హైదరాబాదును రాజధానిగా చెయ్యడానికి యిబ్బంది వుండబోదని నా అభిప్రాయం"

ఆంధ్ర రాజధాని విషయం ప్రసావిస్తూ శ్రీఅయ్యంగార్ ఇలాఅన్నారు

"హైదరాబాదు నగరంతో సహా తెలంగాణా జిల్లాలు ఆంధ్ర రాష్ట్రంలో కలవాలనే విషయంలో ఆంధ్రులలో ఏకగ్రీవాభిప్రాయం కనిపిస్తున్నది శాశ్వత రాజధాని హైదరాబాదులో వుండాలి అప్పుడు 10 లక్షల జనాభాతో హైదరాబాదుఆంధ్రులకల్లా పెద్ద నగరం కాగలదు ప్రభుత్వ కార్యాలయాలకొరకు కొత్తభవనాలు నిర్మించవలసిన అవసరం ఉండబోదు గుంటూరు, విజయవాడలలో మరొక రెండు లక్షలకు మించిన జనాభా లేదు భవననిర్మాణానికి అపట్టణాలలో కూడా చాలాడబ్బు ఖర్చుపెట్టవలసి వుంటుంది భాషాధారక రాష్ట్రాల సమస్య పరిశీలనకు భారతిప్రభుత్వం నియమించనున్న ఉన్నతాధికార సంఘం చేయాలన్న సిఫార్సులు ఫలితంగా ఒకటి రెండేండ్లలో విశాలాంధ్ర సమస్య పరిష్కారం కాగలదనుకొంటున్నాను ఆ సంఘ సభ్యులపేర్లు పత్రికా పార్లమెంటు సమావేశంలో ప్రకటించబడగలవనుకొంటున్నాను

"తన పరిస్థితులలో వారో తాత్కాలిక రాజధాని గురించి ఆలోచించడంలో అర్థంకనిపించదు విశాలాంధ్ర రాదని వూహించుకొని, శాశ్వత రాజధానిగురించి ఇప్పుడే ఏ నిర్ణయం తొందరపడి చేసి నిర్ణయమవడమే కాక, విశాలాంధ్ర స్థాపనకు ఆంధ్రులందరు సమైక్య కృషి పొగించడానికి అది అవరోధం కూడా కాగలదు"

ఆంధ్రరాష్ట్రానికి శాశ్వత రాజధాని ఇప్పుడే నిర్ణయించవలసి వస్తుంటే హైదరాబాదు పట్టణమే అక్కడివారిలో ఒకరకమైన ఆందోళన ఎక్కువవ్వ కున్నట్లు తనకు కనిపించిందనికూడా శ్రీఅయ్యంగార్ అన్నారు ఆంధ్ర దేశాన్ని పటిష్టంచేసి అభివృద్ధిచేసే విషయం పట్ట అవకాశ కలవారందరు ఆంధ్రకు ఇప్పుడే శాశ్వత రాజధాని నిర్ణయం చెయ్యాలనే ఆలోచనకు స్వస్తి చెప్పాలని విజ్ఞప్తి చేస్తూ హైదరాబాదును రాజధానిగా చేసుకొనడానికి సమైక్య కృషి పొగించాలన్నారు

ఒకటి రెండేండ్లు వేచివున్నంతకు మాత్రాన పోయేదేమీ లేదు, విశాలాంధ్ర ఏర్పడిన తరువాతి పరిపాలన సమర్థంగా జరగడానికి కర్నూలు విజయవాడ, విశాఖ పట్టణాలలో నెలకొల్పితే బాగుంటుందనికూడా ఈ సందర్భంలో శ్రీ అనంతశయనం అయ్యంగారు అన్నారు

## ఎనిమిదవ తరగతి పబ్లిక్ పరీక్ష దరఖాస్తులు

మద్రాసు, నవంబరు 7: హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలల ఎనిమిదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయే విద్యార్థుల వివరాలను గవర్నమెంటు ఎగ్జామినేషన్సు కమీషనరు కార్యదర్శి పేరు తెలిపిస్తూ, మద్రాసు రాష్ట్రపు పంపుటకు డిసెంబరు 20 అఖరు తేదీగా నిర్ణయించబడింది ప్రయివేటు విద్యార్థులు మార్చి ఏప్రిల్ 1954లో జరిగేపరీక్షలకు దరఖాస్తులు నవంబరు 30 తేదీ దాటకుండా కార్యదర్శికి పంపాలనీ, ఆంధ్రరాష్ట్రంలోని పరీక్ష కేంద్రాలలో హాజరు కాగోరేవారు పరీక్షలకు రుసుము ఆంధ్రప్రభుత్వ అకౌంటుకు చెల్లించాలనీ గవర్నమెంటు ఎగ్జామినేషన్లు డిప్యూటీ కమీషనరు తెలియజేస్తున్నారు.

## మద్రాసు రాష్ట్ర కలెక్టర్ల సమావేశం

మద్రాసు, నవంబరు 7: మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు ఇవాళ ఉదయం సెక్రటేరియట్‌లో మద్రాసురాష్ట్ర కలెక్టర్ల సమావేశం జరిపారు కొందరు మంత్రులు అయాశాఖల కార్యదర్శులు హాజరయ్యారు ప్రజాహిత కార్యాల సమన్వయాన్ని గూర్చి చర్చించవలసినదని ప్రధాన కార్యదర్శి తెలియచేశారు.

# 'పంచధార ప్రాజెక్టును ప్రణాళికలో చేర్చాలి'

## పబ్లిక్ వర్క్స్ మంత్రికి లక్ష్మణదాసుగారి విజ్ఞప్తి

కర్నూలు, నవంబరు 4: పంచధార ప్రాజెక్టును పందవర్ష ప్రణాళికలో చేర్చవలసిన అవసరం వివరిస్తూ శాసన సభ్యుడు లుకలాపు లక్ష్మణదాసుగారు పబ్లిక్ వర్క్సుశాఖామంత్రి ఎన్ సంజీవరెడ్డిగారికొక విజ్ఞప్తి సమర్పించారు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సేకరిడితగిన స్థలములకూడా దాసుగారు ఆ విజ్ఞప్తిలో సూచించారు-పంచధారాలాభకరమైన కట్ట నిర్మించడానికితగినస్థలం నిర్ణయించడానికి పరిశీలనలు జరిపించుటకూడా ఆయన ప్రభుత్వాన్ని అభ్యర్థించారు ఆ విజ్ఞప్తిలో ఇంకా యిలా వున్నది:

"పంచధారా ప్రాజెక్టుగురించి పరిశీలనలు దాదాపు పూర్తయినవి మదనాపురంవద్ద ఆనకట్ట నిర్మించడానికి చాలా ఖర్చవుతుందనీ, ఆనకట్టవల్ల పాతిపట్నానికి ఆటే ప్రయోజనం వుండదనీ తెలియంది పైగా పాతిపట్నం తాలూకాలో సుక్షేత్రమైన 50,000 ఎకరాలు మునిగిపోతాయి దాదాపు అరవై గ్రామాలవారికి వారి నివాసాలు మారిందవలసి వస్తుంది మదనాపురంవద్ద పంచధారాలాభకరమైన ఆనకట్ట నిర్మించవచ్చునని ఇంజనీరు వివరించారు ఆనకట్ట నిర్మించితే మంచి ప్రమాదం పంధించేసే గ్రామాలు తప్పగలవు అంతేగాక మునిసిపాలిటీ పరిధులు అంతా పారదర్శకమైనవికూడా కావు సేకరిడితగిన భూమికి అనకట్ట నిర్మించడంవల్ల పాతిపట్నం తాలూకాకు అనేక ప్రయోజనాలుంటాయి"

ఈ విషయమంతా పూర్తిగా సరిగా పరిశీలించి పంచధారా ప్రాజెక్టును పందవర్ష ప్రణాళికలో చేర్చిస్తామని ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు లక్ష్మణదాసుగారికి చెప్పినట్లు తెలుస్తున్నది.

అం పు వి

## ఉత్తరరైల్వే సలహాసంఘం

కర్నూలు, నవంబరు 5: ఆంధ్రప్రభుత్వంతో సంప్రదించినమీదట కె ఎన్ రంగారావుగారి స్థానే ఉత్తర రైల్వేలో విద్యుచ్ఛక్తికళాశాల చీఫ్ ఇంజనీరు శ్రీ ఆర్ వరదాచారిగారిని ఉత్తరరైల్వే సలహా సంఘసభ్యుడుగా కేంద్రప్రభుత్వం నియమించింది

ప్రజారోగ్యశాఖలో ఆసిస్టెంటు ఇంజనీరుగా పనిచేస్తున్న ఎమ్ వి సూర్యప్రకాశంగారిని విజయవాడనుంచి కర్నూలులోని చీఫ్ ఇంజనీర్ కార్యాలయానికి బదిలీ చేశారు.

సంజీవరెడ్డిగారు ఈ సందర్భంలో ఇంకా యిలా అన్నారు:

"ఆంధ్రనుంచి మద్రాసును వేరుచేసి ప్రభుత్వేతర వ్యక్తులు నియోగం కొనడానికి అనుమతించాను మద్రాసు ఆంధ్రరాష్ట్రాలను కలిపి ఆహారమండలా లేర్పరిచే పద్ధతిని రద్దు చేయమని ఆంధ్రప్రభుత్వం భారతి ప్రభుత్వాన్ని కోరుతుంది"

## గుంటూరు ఎ. సి. కాలేజికి మరొక హాస్టలు

### విద్యాశాఖ డైరెక్టరు ప్రారంభోత్సవం

గుంటూరు, నవంబరు 8: ఆంధ్ర క్రైస్తవ కళాశాల రెండవ హాస్టలు 'ఉల్ఫ్ హాలు'కు విద్యాశాఖ డైరెక్టరు శ్రీ యస్ గోవిందరాజులుగారు అక్టోబరు 28 వ ప్రారంభోత్సవం జరిపారు

ప్రార్థనానంతరం కళాశాల ప్రిన్సిపాలు డా॥ టి ఎస్ పాల్స్‌గారు కళాశాల చరిత్ర వివరించారు డా॥ ఉల్ఫ్‌గారు కళాశాల ప్రథమ ప్రిన్సిపాల్ అని చెప్పారు గూడ్ ప్రిన్సిపాల్ శ్రీ జి రాయ్‌ఫ్రాస్ట్‌గారు ఆ మెరికాలో రు 10 లక్షలు వివరాళంగా సేకరించి యీ కాలేజి అభివృద్ధికి తోడ్పడినారని అన్నారు హాలు నిర్మించిన ఇంజనీరు శ్రీ బ్రిల్ గారిని పబ్లికుల కెరుకపరిచారు

శ్రీ గోవిందరాజులు నాయుడుగారు ప్రారంభోత్సవం చేస్తూ సమాజాభివృద్ధికి కొన్ని హాస్టళ్ల నిబంధనలు తప్పక పాటించాలని అన్నారు మనంవున్నతి సాంప్రదాయాలు పంపుంలో నెలకొల్పాలని కోరారు (స్వ. వి)

## నోటీసు

### ఓటర్ల జాబితాలు - మద్రాసు చట్టసభ మరియు ప్రజాసభ - మద్రాసు సిటీ-సంవత్సరవారి మార్పు-1953 ప్రథమ ప్రచురణ

మద్రాసు చటసభకు, ప్రజాసభకు చెందిన మద్రాసునగరమందలి ఓటర్ల చిత్తు జాబితాలు రిప్పన్ బిల్డింగ్సులోను, సిటీలోని పోలీసు స్టేషనులు, రిజిస్ట్రేషన్ ఆఫీసు లన్నింటిలోను, తిరువ వివరించిన ప్రతి ప్రదేశములోను, ప్రజల యొక్క నిమిత్తమై ప్రకటింపబడినవి.

డివిజన్

| | | |
|---|---|---|
| 1. సి జి యస్. | తండియార్పేట, బ్రిడ్జి అగ్రహారం | [రోడ్డు. |
| 2 సి బి యస్. | అరతూన్ రోడ్డు | |
| 3. సి బి యస్. | సూర్యనారాయణ చెట్టివీధి | |
| 4 సి బి యస్. | పిమ్రెట్రీ రోడ్డు. | |
| 5 సి జి యస్. | నెం -149/151, తిరువత్తియూరు | |
| 6 సి జి యస్. | మాధవరం హైరోడ్డు | [హైరోడ్డు. |
| 7 సి బి. యస్. | కొత్తపేట సేనిక రోడ్డు. | |
| 8 సి బి. యస్. | 101, అమ్మన్ గుడివీధి. | |
| 9 సి. బి. యస్. | సులయప్పన్ వీధి. | |
| 10 సి బి. యస్. | పాపపేడ్ | |
| 11 సి బి యస్. | పాలైవినాయగర్ గుడివీధి. | |
| 12 సి బి. యస్. | 3 & 5/147, అంగప్పనాయకన్ వీధి. | |
| 13 సి బి యస్. | 30 కంబుదాస్ వీధి | |
| 14 సి బి యస్. | తేండ్ వీధి. | |
| 15 సి జి యస్. | 74, జాటుపిల్లారి గుడివీధి. | |
| 16 సి. బి యస్. | 74, అన్నాపిళ్లైవీధి | |
| 17 సి బి యస్. | అంగాలమ్మన్ గుడివీధి. | |
| 18 సి బి యస్. | పులియాంతోప్ | |
| 19 సి బి. యస్. | బ్రాడ్వే రోడ్డు. | |
| 20 సి జ

# 'చేనేతవారు ఇతర వృత్తులు గూడా అవలంబించితే మంచిది'

## పరిశ్రమకు ప్రభుత్వం శాశ్వతరక్షణ ఇవ్వగలగడం సాధ్యంగాదని మంత్రి కోటిరెడ్డిగారి ప్రకటన

(స్వకీయ విలేఖరి)

ప్రొద్దుటూరు, నవంబరు 8 "అంచు ధోవతులు, రంగుచీరలు ఉత్పత్తి చేసే చేనేతపరిశ్రమకు శాశ్వతంగా రక్షణ సమకూరదు. మిల్లులు పూర్తిగా మూసివేయుట సాధ్యంగాదు మిలులు పోటీకి చేనేతవారు నిలువలేరు కాబట్టి చేనేతపారిశ్రామికులు కేవలం యీ వృత్తిమీద మాత్రమే ఆధారపడి, గ్రామములకు తిరిగి యితరవృత్తులనుగూడా అవలంబించి తమ సమస్యను పరిష్కరించుకొనుటకు ప్రయత్నించాలి" అని ఆంధ్ర రెవెన్యూమంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారు నేడిక్కడ చేనేతపారిశ్రామికుల యువజనుల విషయం ప్రసంగించారు.

శాశ్వతరక్షణ ప్రభుత్వం కల్పించుట సాధ్యంగాదనిఅంటూ, శాస్త్రీయంగా చేనేతపారిశ్రామికుల గంజి కేంద్రములు పెడుటకు ప్రభుత్వం ఉత్తర్వులు యిచ్చినదని మంత్రిగారు తెలియజేశారు.

కోటిరెడ్డిగారు స్థానిక కార్యవర్గాలు శ్రీ కె. కాలవాల యానిరెడ్డిగారిగృహమునకువెళ్లి వారితో కొంతసేపు ముచ్చటించారు

గ్రామకార్యదర్శి మంత్రిగారికి కలిసి వినతిపత్రమును సమర్పిస్తూ, పన్నులు వసూలు కావు కారణమున వారికి జీతములు పశువులకు యివ్వవలసి వచ్చినదనియు, గ్రామములకు అధికారులు వచ్చినప్పుడు పన్నులకులుట దుర్భిక్షముగా మన్నదనియు, కాబట్టి తమ యిబ్బందులను పరిష్కారము చేయవలయునని కోరారు పన్నులకులతో నిమిత్తములేకుండా వారి జీతము లివ్వవలసినదిగా యనియు, యీ విషయమై అధికారులకు తెలియజేసెదనని మంత్రిగారు జవాబిచ్చారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ జాటూరు వెంకటసుబ్బయ్యగారు మంత్రిగారికి

### పెండరు నోటీసు

ఈ దినము కనపరచిన పనికి నీలం చేయబడిన పెండర్లు పులివెందుల పంచాయతీ ఆఫీసునందు 12 11-53 తేదీ బాయంత్రము 6 గంటలవరకు యీ దినము పంతకము చేసినవారికే తీసుకొనబడును యితర వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

వారపు మార్కెటు కాంపౌండు గోడల రిపేరి యిష్టిమేటు మొత్తం రు 4000/- ధరావత్తు రు 200/-

ప్రతి పెండరుదారు ధరావత్తు కైకముచెల్లించి పెండరు దాఖలుచేసి

పి అంజనేయులు,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ -యిన్-ఛార్జి, పంచాయతీబోర్డు ఆఫీసు, పులివెందుల

## దక్షిణ రైల్వే.

"బెజవాడ జిల్లా - మద్రాసు - బెజవాడ వార్తు-ఈస్ట్‌కోస్టు పైని పనులకు రాతికంకర రోగులకేసి, రవాణాచేయుటకు పెండర్లు"

1. రీజనల్ ఇంజనీర్, దక్షిణ రైల్వే, రాయపురం, మద్రాసు - 13 వారు, పైన వివరించిన పనులకు 1953 సం॥ నవంబరు 27-వ తేదీ శుక్రవారము మధ్యాహ్నము 12 గంటలవరకు నీలం చేసిన పెండర్లు అంగీకరింతురు.

2. పెండరు నిర్దేశ ఫారములో వుండవలెను. సదరు పెండరు ఫారములు పెట్టు 1 కి॥ రు. 10/-ల వంతున్న రీజనల్ అకౌంట్సు ఆఫీసరు, మద్రాసు-3, తిరుచినాపల్లి లేక మైసూరు వారికి తెలియించిన రకీదును జాబులు పరిచి రీజనల్ ఇంజనీరుగారి ద్వారా ఫారములు పొందవచ్చును ఎట్ట పరిస్థితిలోను పెండరు ఫారములు ఖరీదు వాపసు యివ్వబడదు

3. పెండరు ఫారములు 1953 నవంబరు 26-వ తేదీ గురువారము మధ్యాహ్నము 3 గంటలవరకు జారీచేయబడును

4. పెండరు తిను పెండర్లతో కాబడిపత్రము చెల్లుబడి పర్టిఫికేట్లును అన్నుకము పన్ను చెల్లించిన పరిశీలనున్నూ కంపనీలు మరియు ప్రయోగపు కర్రపెనులు యివ్వబడవని తెలుసుకొనవలెను.

5. రు 4000/- బయానా క్రింద ముందుగా రీజనల్ అకౌంట్సు ఆఫీసరు మద్రాసు-3, తిరుచినాపల్లి లేక మైసూరు వారివద్ద చెలించవలెను బయానా సొమ్ము చెలించుటకు ఆఖరు తేదీ 1953 నవంబరు 26 గురువారం సా॥ 3 గంటలు.

6. కనీసపు పెండరుగాని మరియు పెండరు గాని అంగీకరించవలసిన బాధ్యత రీజనల్ ఇంజనీరుగారికి లేదు

## గ్రామ సహకార పరపతి సంఘాలు

### సకలార్థ సంఘాలుగా మారాలని ఎన్.సత్యనారాయణగారి సూచన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

ఏలూరు, నవంబరు 8 ఏలూరు కేంద్ర సహకార బ్యాంకు రజతోత్సవం సందర్భంలో, శ్రీ సరసింహదేవర సత్యనారాయణగారు ఉపన్యసిస్తు సహకారోద్యమ స్వరూపంలోను, స్వభావంలోను పూర్తియైన మార్పు రావాలని, యిది జరగాలంటే, గ్రామ సహకార పరపతి సంఘాలను సకలార్థ సంఘాలుగా మార్చాలని సూచించారు

గ్రామసహకారపరపతి సంఘంలో గ్రామస్థులలో విశ్వాసం పెంపొందించి వారి నిలవ ద్రవ్యాన్ని ఆకర్షించాలని, సత్యనారాయణగారు అన్నారు

తమ ప్రసంగంలో యింకా యిలా చెప్పారు - "ఆంధ్రదేశంలో సహకారోద్యమం 1904 లో ప్రారంభమైంది ప్రస్తుతం ఆంధ్రలో 10,000 సహకార సంఘాలున్నాయి వానిలో 6000 సంఘాలు గ్రామీణ సహకారపరపతి సంఘాలే ఈ సంఘాలన్నీ రెండు ప్రపంచ యుద్ధాలకాలమైన 1930 నుండి 1940 వరకూ దేశాన్ని అవరించిన ఆర్థిక దుస్థితిలో తిట్టుకోళ్లకు నిలబడగలిగాయి ఈ సంఘాలన్నీ రైఫెసియన్ విధానంక్రింద, ఒక గ్రామానికి చెందేటట్లుగానూ పరపతి సంఘాలుగా మాత్రమే వ్యవహరించేటట్లుగా ఏర్పాటుచేయబడాయి. ఇవి యిన్ని పంటత్పత్తులనుండీ పనిచేస్తున్నా, యింకా బలహీనంగానే ఉంటున్నాయి. దీని పుదాయలు బలపడలేదు.

కారణంపేట నిర్మాణం అప్పటినుండి జరగడమే పేటికే స్థానికంగా డిపాజిట్లు లభించడం గాని, సాధిక ప్రజల విశ్వాసం మూరగొన గలగడం గాని జరగలేదు ఇవన్నీ ఎండ్లకు తిరుబడి ఏకొందరి చేతుల్లోనో ఉండడమే గాని, కొత్త రక్తం వారిలోకి ప్రవహించడం ఆగిపోయింది. ఈ పరిస్థితు లన్నీ విచారించిన శ్రీ విజయరాఘవాచారి కమిటీవారు, ఈసొసైటీల నిర్మాణం పూర్తిగా మారిపోవాలని సిఫార్సుచేశారు సహకారోద్యమంలో పైఅంతస్తులో ఉన్న వంద్లలు అసహనా పెంపులు బ్యాంకులు, స్టేటు బ్యాంకూ బాగానే పని చేస్తున్నాయి గాని, పిటన్నింటికీ పునాదియైన ప్రాథమిక సంఘాలు మాత్రం బలహీనంగానే ఉంటూవచ్చాయి రెండవ ప్రపంచ యుద్ధానంతరం పేట ఆర్థికపరిస్థితులలో కొంత అభివృద్ధి వచ్చింది వ్యవసాయదార్లు పంటలకు ధరలు బాగా పలకడంవల్ల రైతుల స్థితి బాగుపడింది పాతికకాయి లన్నీ పనికాలై, సొసైటీలు ప్రస్తుతం అభివృద్ధి కరంగాఉన్నాయి. సొసైటీల వాయిదా మీరిన బకాయిల కూడా చాలవరకు తగ్గిపోయాయి. ఈ విధంగా పరిస్థితులు మారినా, సొసైటీలు తమ వ్యాపారం నిమిత్తం గ్రామాల వెలుపలినుండి వచ్చే ధన సహాయం మీద ఆధారపడడం మాత్రం తప్పలేదు అలా కాకుండా అవి స్థానిక బలంమీద ఆధారపడితే దాక- అనగా అవియివ్వవలసిన ఋణాలకు పరిపక్వతంతి ద్రవ్యం స్థానికంగా తమ వద్దనే లభించేదాక అవి బలపడి నిలబడగలవని తోచదు

అదేకాక సంఘాలు ఋణాలివ్వడమే కాక, తమ కృషి ద్వారా ధనికులలోనూ, పేదల్లోనూ తమపై విశ్వాసం పెంపొందించుకొని, వారి నిలవ ద్రవ్యాన్ని ఆకర్షించాలి ఆ విధంగా గ్రామస్థుల విశ్వాసాన్ని సంపాదిస్తే ప్రస్తుతం గ్రామాల్లో బయటకు రాకుండా ఉండే పెట్టుబడి ద్రవ్యాన్ని అవి పైకి లాగగలవు ఈ విధంగా నిధానంగా ఉన్న పెట్టుబడి ద్రవ్యాన్ని పైకి లాగితే, గ్రామాల ఆర్థికస్థితి పెంపొందటమే కాకుండా, సహకారం ద్వారా వ్యవసాయాభివృద్ధి, గ్రామ పరిశ్రమల పెంపు, వ్యవసాయోత్పత్తి లాభకరంగా విక్రయించడం మొదలైన అనేక కార్యక్రమాలు అవలంబించుటకు వీలౌతుంది

ఈ భారాన్నంతా వహించేందుకు ప్రస్తుత మున్న బలహీనమైన ప్రాథమిక సంఘాలకు శక్తిచాలదు ఇందు నిమిత్తం సహకారోద్యమ స్వరూపంలోనూ, స్వభావంలోనూ పూర్తియైన మార్పు తప్పక రావాలి ఇది జరగాలంటే విజయరాఘవాచారి కమిటీవారు రిజర్వు బ్యాంకువారు సూచించిన విధంగా, ఈ గ్రామ సహకార పరపతి సంఘాలను సకలార్థ సహకార సంఘాలుగా మార్చడం, వానిని తమిళనాడులయినట్లే సంఘాలుగా ఏర్పర్చడం, వానిని ఒక గ్రామానికి గాక, కొన్ని గ్రామాల సమూహానికి విస్తరించేట్లు చేయడమే మార్గం. అప్పుడే సహకార రూరల్ బ్యాంకులు పంచవర్ష ప్రణాళికలో ఆశించబడిన విధంగా బాధ్యతలను వహించే శక్తి కలిగి ఔతాయి అప్పుడే అవి కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలలో గ్రామాభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడగలుతాయి

ఈ పద్ధతికి ఆదర్శంగా ప్రస్తుతం ఆలమూరులోనూ, పశ్చిమ దేవలలో నూ రూరల్ బ్యాంకులు పనిచేస్తున్నాయి

ఆంధ్ర ప్రభుత్వం ఈ విధానం ద్వారానే, రష్యాలో సహకారోద్యమాన్ని బలీయంచేసి, మన గ్రామాలను మహోన్నతం చేసినట్లు గా, భూభాగ్య సంపన్నంగా చేయవలసి ఉన్నది. అన్నారు.

## పాన్‌ముంజాన్ రహస్య సంప్రదింపులు

### దక్షిణకొరియాకు స్థానం

పాన్‌ముంజాన్, నవంబరు 7: ఈ వేళ కమ్యూనిస్టు, మిత్రరాజ్య ప్రతినిధులు మొదటిసారిగా రహస్య సమావేశంజరిపి కొరియా రాజకీయ సమావేశపు ఏర్పాటవిషయమై చర్చించారు ఇందులో దక్షిణకొరియన్ ప్రతినిధి కర్నల్ యంగ్ పాల్గొన్నాడు

### ఖైదీలచేత భారతఉద్యోగుల తాత్కాలిక 'నిర్బంధం'

స్వదేశానికివాపస్సు నిరాకరిస్తున్న అమెరికన్, బ్రిటన్, దక్షిణకొరియన్ ఖైదీలు ఈ వేళ ముగ్గురు భారతీయోద్యోగులను బాలురు గంటలపేపు తాత్కాలికంగా నిర్బంధించారు అన్నిఖైదీల శిబిరాల్లోనూ మంచిదని పేరుపొందిన ఈ శిబిరంలో ఇది జరగటం ఆశ్చర్యం కలిగించింది తిటస్థ సంఘస్థానీయులను, ఇతర సభ్యులను కలుసుకుని ఒక మేజర్ ఇవ్వదలచామనీ, వారు రాగానే ఈ ఉద్యోగులను విడిచిపెడతామనీ ఖైదీలు చెప్పి, వాళ్లు రాగానే ఉద్యోగులను విడిచిపెట్టారు

తిటస్థ సంఘానికి వాళ్లు ఇచ్చిన మేజర్ లో మిత్రరాజ్యాలు, ముఖ్యంగా అమెరికన్ ప్రభుత్వం దోమ్మాలు జరిపించటానికి కుట్రలు ఎన్నుతున్నటు ఆరోపించబడ్డది ఖైదీలకు బంధువుల మొదలైనవాళ్ల దగ్గరనుంచి ఉత్తరాలను సంపటానికి ఇచ్చిన అవకాశాన్ని అమెరికను దుర్వినియోగపరుస్తున్నారనీ, వాళ్లపంపే వాటిలో బంధువులనుంచి వుత్తరాలకు బదులుగా ప్రచార గ్రంథాలు మాత్రమే ఉంటున్నవనీ, ఆ మేజర్ పేర్కొన్నది స్వదేశానికి రాదలచిన సైనికులందరినీ స్వేచ్ఛనుంచి పారిపోయిన వాళ్లకింద జమకడతామని ఒక పెద్ద బోర్డు గి అన్నట్లుగా ప్రకటించిన ఒక దినపత్రికను తమకు అమెరికన్ అధికారులు పంపినట్లు ఈ ఖైదీలు ఆరోపించారు

భారతీయ కాపుదారిదళం ఆ ఉత్తరాలను, పుస్తకాలను పరిశీలించి పెట్టటంలేదనీ, అమెరికన్ పత్రికలు తప్ప కమ్యూనిస్టు పత్రికలను ఇవ్వటంలేదనీ వారు విమర్శించారు.

## రష్యా విప్లవ వార్షికోత్సవం

మాస్కో, నవంబరు 7: మాస్కో నగరం ఈ వేళ 1917 విప్లవ 36 వ వార్షికోత్సవం జరుపుకున్నది భారతి ప్రధాని పండిత జవహర్ లాల్ నెహ్రూ సోవియట్ ప్రధానికి ఉభయదేశాల మైత్రి చిరస్థాయిగా ఉండి శాంతిస్థాపనకు తోడ్పడగలదని కోరుతూ ఒక సందేశాన్ని పంపినటు మాస్కో రేడియో చెడు సెల్లడించింది

ఉత్తరకొరియా ప్రధాని కూడా అభినందనలు తెలియజేశారు.

## ఆంధ్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

మద్రాసు, నవంబరు 8: ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఓబుళంపల్లె పుల్లారెడ్డిగారు నిన్న సెక్రటేరియట్‌కువచ్చి పూర్వమిత్రులను పలకరించారు ఆంధ్రహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాకాల వెంకట రాజమన్నారుగారిని మొన్న చూశామను ఇవాళ పొయింతం మద్రాసు ముఖ్యమంత్రిని చూస్తారు కర్నూలు వెడుతున్నాను.

## రాష్ట్రాభ్యుదయం: ఇంజనీర్ల కర్తవ్యం

(1-వ పేజీ తరువాయి)

"ఆంధ్రులు తమపరిస్థితులు చక్కదిద్దుకొను అవకాశం లభించినకి నీతినియమములుగల్గి సుశిక్షితులై ఆంధ్రరాష్ట్రము సంపత్సమృద్ధమై విలసిల్లి ఇతర రాష్ట్రములకు తలమానికమునకలి తీర్చిదిద్దవలె"నని ప్రబోధించారు

హాస్టలు ప్రాంగణములో ఏర్పాటుపడిన కళాశాల ప్రిన్సిపాల్ హాస్టలు వార్డెన్ అగు శ్రీ ఆర్ హెచ్ పి హోల్మ్ మాగారు అధ్యక్షతన సభాచారు యూనియన్ కార్యదర్శి నిత్యదిక పనుర్పిస్తు హాస్టలుకు కావలసిన వసతులు తెలియపరిచారు

శ్రీ విశ్వనాథంగారు తమకళాశాలకు యువకళాశాలకు కృతజ్ఞత తెలిపి ఇలా ప్రసంగించారు:

"మనము చిరకాలముగా వాంఛించిన స్వరాష్ట్రము సాధింపగలిగితిమి కాని పేటిపరిస్థితులు చక్కగలేవు ఆర్థికముగా లోటురాష్ట్రముగా ఉన్నది విలీనది రెండుకోట్ల ఆంధ్రులకు రెండున్నర కోట్లు లోటు యిదిగాక ఉమ్మడి రాష్ట్రమునకుగల 60 కోట అప్పులో మనము 28 కోట్లయిన పంచుకోవలసివచ్చును కాబట్టి రతినిధనము తో ఈ బాధ్యతి మన పై పడినది ప్రోత్సాహములేక అభివృద్ధి జరుగదు మనరాష్ట్రము పాల కళాశాలభిన్నగా నిర్మింపబడ్డకంకణాలు కావలెను మన రాష్ట్రములో పారవంతమైన భూమి గలదు గోదావరి కృష్ణ, పెన్న, వంశధార వంటి మహానదులు జలసమృద్ధి గలదు ఉత్సాహముతోను భక్తియుతి మునను కష్టించి పనిచేయగల శ్రామికులు కూడ్రులకు ప్రజలకు కొదువలేదు. ప్రజలు అధికారులు నీతినియమ పరులయి మెలగుచో అభివృద్ధి ప్రజలు అధికారులు నీతినియమ పరులయి మెలగుచో అభివృద్ధి ఆర్థిక పోటులేక ఏకార్యమును జరగదు. ప్రజలు ప్రభుత్వమునకు చెల్లించవలసిన పన్నులు క్రమముగా చెల్లించవలెను. చేసినపనికి తగినంతధనము పనికి తీసుకుంటవలె గాని ఒకరూపాయపనిచేసి పదిరూపాయలు పొందజూచుట సహించరానిది అధికారులు ఋజువర్తనులై తమ ధర్మమును అక్రమాలకు పాల్పడక, ప్రభుత్వపనము సక్రమముగా నిర్వహింపడునట్లును, దుర్వారాకాకుండా చూచుట వారివిధి ప్రజలు అధికారులు వారివారి ధర్మములను నీతినియమములు గలిగి నిర్వహించుచో ఈ లోటు, ఈ అప్పుతీర్చి రాష్ట్ర కార్యక్రమము అభివృద్ధి చెందుటనుట సందియము లేదు"

అనంతపురము అనేక కారణముల వల్ల ప్రాముఖ్యమునకువచ్చినది ఇది వరకే పలువురు మంత్రులు ఇరవదేశిన చ్చియుండురమకొంటేని కాని రధము నకు ధ్వజమువలె పనిచేసి ముందుగామచ్చుట తిటస్థించినది.

మీ కార్యదర్శి తమ నివేదికలో అనేక పొకార్యములు కావలెనని కోరారు వాటిని వెన్నంటవే మంజూరుచేసి మిమ్ములను సంతోషపెట్టుస్థితి లో లేనందుకు చింతిస్తున్నాము లోటురాష్ట్రమగుటచేతను మీకోరికలు జాగ్రత్త కనంబాధించినవి కాబట్టి పుట యే కారణము కాని అంతమాత్రము చేత మీరు నిరుత్సాహపడనవసరములేదు కళాశాలలోను హాస్టలులోను ఇంకను ఎక్కువనుండి చెందుటకు అవకూలములు కలిగినవలెనియు, రాయలసీమ కళాశాలలు ఆంధ్ర యూనివర్సిటీకి అనుబంధమైనవి పదేళ్ల నిర్వాహి ఎంబ్యుకలిగి విద్యార్థి సంఖ్య నిర్వాహకేంద్రమగు ఇచ్చట ఫీజు కన్నా, కామర్సు, మేథమాటిక్సు మొదలగు వాటిలో బోధన గ్రాడ్యుయేటులకోర్సులు ఏర్పాటుచేసి దీనిని ఆంధ్ర యూనివర్సిటీ రెండవకేంద్రముగా మార్చవలెనియు, ఆటస్థలమునకు గాను పోలీసు ఆస్పత్రి స్థలము యిస్తీంచవలెనియు, హాస్టలులో డిన్నరు టేబిల్సు వసతికలిగించవలెనియు కార్యదర్శి కోరారు కళాశాలలు ఆంధ్ర యూనివర్సిటీలో దీర్చువిషయము ఆలోచనలోనున్నది ఆదియూనివర్సిటీవారికి సంబంధించిన విషయము ఆస్పత్రి స్థలము ఇవ్వుటకు పోలీసు వైద్యశాఖలవారి అంగీకారము కావలెను మీకోరికలన్నియు ఆయాశాఖల అధికారులకును, మంత్రులకును ఎరుకపరచెదను" అని విశ్వనాథంగా రన్నారు.

యువకులు తమ ప్రతిభా విశేషములు బయల్పరచవలసిన సమయమాసన్నమైనది కృష్టరాయలు తిమ్మరుసులను స్మరించుకొని తృప్తిపడక మీ శక్తికొలది రాష్ట్రాభివృద్ధికి కృషి యొనర్చి ఆంధ్రుల కార్యదక్షతను ప్రదర్శింపగలరని కోరుతున్నాను వస్తాను

కార్యదర్శి వందనములతో జాతీయ గీతాలాపనతో కార్యక్రమము ముగిసినది (స్వ వి)

## పట్టణ న్యాయవాది సంఘ విన్నపం

నిన్న మధ్యాహ్నం రెండు గంటలకు అనంతపురం న్యాయవాది సంఘంవారు న్యాయశాఖామంత్రి విశ్వనాథంగారిని సన్మానించి వారి కార్యక్రమ విజ్ఞప్తిని సమర్పించారు క్రిమినల్ కేసులు పెద్దుగానున్న కారణంచే పట్టణ కోర్టులు కాస్త్వరితముగా నుండవలెనియు, న్యాయవాదులకును కక్షిదార్లకును అనుకూలముగా నుండుటకై రెండు మునిసిఫ్ కోర్టులను ఇచ్చట నే ఉంచుట కూడనియు అందులో ఒకటి మరియొకటోటికి మార్చుట లాలాగ ఇబ్బంది కల్గించునియు విజ్ఞాపనలో తెలుపుకొన్నారు

ధర్మవరం క్రముఖులు కొందరు మునిసిఫ్‌కోర్టు మరల ధర్మవరమునకు మార్చవలసినదిగా కోరారు

రాయదురం ఎం ఎల్ ఎ శ్రీ జి జాగధూమంగారు బళ్లారి విచ్ఛిన్నమునో రాయదుర్గము ప్రాధాన్యతి తగ్గినదనియు అ పట మునిసిఫ్ కోర్టును స్థానించుచో అనుకూలముగ నుండునదనియు తెలిపారు. పై విజ్ఞాపనలలో తెలిపిన విషయములు కూడదానుగా హైకోర్టువారితో సంప్రతించి ఉచిత రీతిని చేయగలమని మంత్రిగారు తెలియజేశారు.

# రాజధాని సమస్యపై అసత్య వాతావరణం

## ప్రెసిడెన్సీ కళాశాల ఆంధ్ర రాష్ట్రావతరణ ఉత్సవాలలో గోపాలరెడ్డిగారి సలహా

మద్రాసు, నవంబరు 8 "కర్నూలు ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధాని అని ఆంధ్ర శాసనసభ్యులు నిశ్చయించారు కొద్ది కాలంలో హైదరాబాదు భవిష్యత్తునుగూడా నిర్ధారణచేసేశారు ప్రయత్నకర్తల్ని విచారణ సంఘం రానున్నది వారి సిఫార్సులేమో తేలాక వారు విశాలాంధ్ర నిర్మాణానికి సుముఖులై హైదరాబాదు రాజధాని గావడానికి అంగీకరిస్తే ఇబ్బందే లేదు లేక పోతే అప్పుడే కర్నూలు శాశ్వత రాజధాని కావాలో, లేక ఇంకో పట్టణం ఏమైనా కావాలో ఆంధ్రశాసనసభ్యులే నిర్ణయించుకోవచ్చు శాశ్వత రాజధాని, ఆందోళనకు, నిర్ణయానికి ఇది సమయంగాదు" అని బెజవాడ గోపాలరెడ్డిగారు నిన్న పొయింతం మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాల ఆంధ్ర విద్యార్థి తరిగ ఆందోళ్పవాలకు అధ్యక్షతవహించారు సెలవిచ్చారు.

కళాశాల ఆవరణ త్రివర్ణ పతాకాలతో మామిడితోరణాలతో, విద్యుద్దీపాలతో మా విద్యార్థులు రమ్యంగా, దుర్గాస్థంగా అలంకరించారు విద్యార్థి అధ్యాతులు ఎస్ మునిరత్నంబాయుడు గారు అతిథులకు స్వాగతమిచ్చారు కుమారి వింజమూరి సరస్వతి, కుమారి నిడుదవోలు జోగాబాయి గారల ప్రార్థనతో సభాకార్యక్రమం ప్రారంభమైంది

శ్రీ గోపాలరెడ్డిగారు తమ ప్రసంగంలో ఇల్లా చెప్పారు - "40 ఏండుగా ఆంధ్రులు చేసిన తిప్పలు ఫలించిన తర్వాత 40 రోజులు తిరగకుండా కృషి ఫలితాన్ని వ్యర్థ పాశాల్యాన్ని చూసి మీ ఆందోళ్లాపాలను తెలుపుకోవడానికి ఈ ఉత్సవాలు జరుపుకోవడం వసుచితిలోనూ ఉన్నది క్రింద పంచవత్సరం ఇది సమయంలో శ్రీరాములుగారు మహాతిప్పుల్లో నిమగ్నులై ఉన్నారు ఈజాడాయువ స్వర్గలోకంనుంచి ఈ పనందోర్సివాలను చూస్తున్నారు. రాష్ట్రావతరణతో మనకు పెద్ద ఒరిగి పడినదేమీ లేదు 11 జిల్లాల పన్నులు మనం వసూలు చేసుకొని మనం ఖర్చు పెట్టుటకే అధికారాన్ని సంపాదించుకున్నాము. బ్రిటిషు వారినుండి స్వరాజ్యం వచ్చినప్పుడు మనం చూసినంత ఆనందం చూపవలసిన పనిలేదు. మన సొత్తిమీద ఏదో బ్రహ్మరాక్షసి కూర్చొని లేచిపోయినటులనిపించినోత్సవంగా భావించ వసరంలేదు. మనం అంతి ఉప్పొంగాల్సిన అవసరంలేదు. కాశపోతే మనకు ఒక సైతిక విజయాన్ని బోధించాడు తృప్తి ఉండవచ్చు మనం ఈ ఉత్సాహ ఉల్లాసాలను మనపై పడిన అపార భాధ్యతా నిర్వహణకు మళించి కార్యదక్షతతమ చూపిస్తే రాష్ట్రం వచ్చినందుకు సార్థకత ఉంటుంది"

"రాష్ట్రావతరణను మనము వాస్తవిక పరిజ్ఞానంతో, పరిణామ దృష్టితో చూడాలి విభజన తర్వాత మనకు లోటుబడ్జెటు వచ్చింది. మద్రాసు వారికి మనలు బడ్జెటు కనిపిస్తోంది అందుకు దక్షిణాదవఉన్న విద్యుచ్ఛక్తి కారణమవచ్చు మన దేశంలో సుపుష్కలంగా నీరఉన్నది విద్యుచ్ఛక్తి వ్యాప్తికి అనంతకాలాలు ఉన్నవి తీ లోటును భర్తీచేయడానికి ఈ ప్రణాళికలు ఏవిధంగానడిపించాలి అనే దాధ్యతి మన ఆంధ్రవాసులమీద, మంత్రులమీద పడ్డది లోటుఉన్నదే అని ఎంతమాత్రము నిరుత్సాహపడనవసరం లేదు ఆంధ్రరాష్ట్రం చాలా ఆర్థికసంపత్తి గలదిగా కనబడినది పడేండ్లు గట్టి కృషిచేస్తే ఫలితం కనిపిస్తుందని ఆంధ్రగవర్నరు తి వేదిగారు చెప్పిన మాటలదూ మీకు నేను జ్ఞాపకం చేస్తున్నాను ఒకటి రెండేట్లు కొంత ఇబ్బంది పడి వాస్యాయంగా మనం వ్యవహరించుకోవాలి"

### ఉద్యోగాలు

"ఉద్యోగాల్లో ఆంధ్రేతరులు ఆంధ్రరాష్ట్రం వచ్చినా ఉన్నారు. ఇందుకు ఆంధ్రులు పోటీపరీక్షలో నెగిక పోవడమే అందుకు తగిన కృషి చేయకపోవడమే కారణం.

మీరు మీ ఉత్సాహోత్సవాలను కాస్త్యోన్ముఖంచేసి మన రాష్ట్రాన్ని వివిధ రంగాలలో విజయవంతంగా నడుపుకోవడానికి దీక్షవహించాలి ఆంధ్రరాష్ట్రం రావడంతో కాపనపథిలోను, ఇతిరత్రాను ఆంధ్రభాషలోనే వ్యవహార కార్యక్రమాలు నిర్వహింపబడగలవు ఆంధ్రభాషాభివృద్ధికి, ఆంధ్రభాషా విశ్వాసానికి మీరు పటుదలతో కృషి చేయాలి"

### రాజధాని

"మన రాజధానివిషయం ఇంకా అనిశ్చయమైన వాతావరణంలో నే ఉన్నది కర్నూలునుంచి తాత్కాలికం జరగాన్నమారితే ఏమవుతుందో? అక్కడ ఎన్నాళ్లు ఈ రాజధాని ఉంటుందో? తాత్కాలిక రాజధాని అక్కడ ఎన్నాళ్లు ఈ రాజధాని ఉంటుందో? తాత్కాలిక రాజధాని అక్కడ పెడతామని తీర్మానించి దాన్ని మారుస్తామనడం సమంజసం గాదు అవసరమైన సమస్యను ముందుకు తొందరతో తీస్తున్నారు విశాలాంధ్ర వచ్చినప్పుడు హైదరాబాదు మనకు రాజధానిగా వస్తుంది. విశాలాంధ్రదులయిన కాళోజీరావుగారు ఇందుకు అవసరమైతే కృషిచేస్తున్నారు ఆ హైదరాబాదు వచ్చేలోపల మనోన్నతిక జధాన్ని నిర్ణయించాలనడం లో మనుష్వారస్వంతనిపించడంలేదు ఏడెనిమిది మహాల్లో భాషాప్రయుక్త రాష్ట్ర విచారణసంఘం రానున్నది వారు హైదరాబాదు భవిష్యత్తును గూర్చి నిర్ణయం చేయగలరు అప్పుడు హైదరాబాదు మనకు శాశ్వతరాజధాని అవవచ్చు అంతవరకు ఈ విషయమై నిరాశపడవద్దు వారాధిరంగా నిర్ణయం అయిపోయాక కావలసినట్లుగా మళ్లీ ఆలోచించడానికి ఒక అవకాశం ఇస్తామని మెహూర్తకట్టూలు పోమీనివ్వారు. మదరాసు కావాలన్న వాయకులు మదరాసు రాకపోయినా కొనని ఊరకున్నారు ఇప్పుడు హైదరాబాదు శాశ్వతరాజధాని కావాలన్నారు హైదరాబాదు రాకపోతే మదరాసు సందర్భంలో లాగే ప్రవర్తిస్తారేమో అంటున్నారు అప్పుడు హైదరాబాదు ఆంధ్రరాజధానిఎల్లా అవుతుందికర్నూలు పై ఇంతకు మించి అధిక ఖర్చు చేయము. అని చెప్పవలసిన పాధ్యత ప్రభుత్వంపై ఉన్నది శాశ్వత రాజధానివిర్ధారణచేసుకు పే వరకు తాత్కాలిక రాజధానిపై అధికవ్యయం చేయకూడదు"

"ప్రాజెక్టులు కట్టడానికి డబ్బులేదంటారు వస్తువంగా ప్రణాళికలు నిర్మయిస్తే ప్రజలు ముందుకు వచ్చి తోడ్పడగలరు. ప్రాంతీయాభిమానం కన్నా దేశాభిమానం ప్రధానం గావాలి. ఆంధ్రప్రజ దీక్ష వహించి రాష్ట్రాన్ని సంపత్సమృద్ధి చేయడానికి పూనుకోగలరు. ఆంధ్ర విద్యార్థులైన మీరును టుకు సంతతిమ భవిష్యదాంధ్రం సంపత్సమృద్ధం సర్వతో ముఖంగా జరగడం ఎలాగా అనే ఆలోచించాలి"

ఎం ఎస్ రామారావు, పి జి. కృష్ణ వేణి గారలు పాటలు పాడగా సంఘం తరపున పభాధ్యక్షులు వారికి రజతపాత్రలు బహూకరించారు

నిడుదవోలు వెంకట్రావుగారు తమ పత్రికలని గూర్చి కొన్ని పద్యాలు పఠించారు ఎం ఎస్ ప్రకాశరావుగారు రాజధాని కళాశాలలో వివిధరంగాలలో విద్యార్థులు చేస్తున్న ప్రశంసనీయమైన కృషినివివరించారు

కార్యదర్శి వి గంగాధరరావు గారి అభివందనాలతో తొలిరోజు ఉత్సవాలు ముగిసినవి

## గోపాలకృష్ణయ్యగారి ప్రసంగం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఎం ఎల్ ఎ) గారు తమప్రసంగంలో ఇల్లా చెప్పారు: "ఆంధ్రరాష్ట్రాన్ని ఇవ్వడానికి ఇష్టంలేనివారివద్దనుంచి ఆంధ్రప్రజలు పోరాడి ఆ రాష్ట్రాన్ని తెచ్చుకొని అతి గొరవాన్ని నిలబెట్టుకొన్నారు శ్రీరాములుగారు తపస్సు చేసినప్పుడు మూడీభావం వహించిన వారు పైకం వారితిపస్సును వారిత్యాగాన్ని గూర్చి గొప్పగా మాట్లాడటానికి ముందుకువస్తున్నారు. ఆంధ్రరాష్ట్రాన్ని ఎవిధంగా ఆంధ్రులు పాలించాలో విశాలాంధ్రమనుగూడా అదేవిధంగా పాలించుకోగలరు."

"ఆంధ్రదేశం లోటు బడ్జెటు అని చింతిపడనవసరంలేదు ఏదో ఒకతిప్పట్ట సమస్యలో తీసుకొని దానితో బాధపడనవసరంలేదు. మనదేశం వ్యవసాయకంగాను, పారిశ్రామికంగాను అభివృద్ధిపొందాలి అందుకొండితనం పోవాలి కేంద్రం పాలనపడాలి రెండు కోట్ల ఆంధ్రప్రజ కమపడి కృషిచేసి, ఆంధ్రరాష్ట్రాన్ని భాగ్యవంతంచేయగలరు అందువల్ల లోటునుగూర్చి బాధపడరాదు

"మన పాయకత్వం విఫలమైంది. వారిమనస్సులు పుష్టమై పోయినది అభ్యుదయ పంథాలో వారిబుద్ధులు పనిచేయడంలేదు వ్యవసాయ కూలీలకు జీవనభృతి లభించేటుమారాలి రైతులకు భూమిపై మమకారం కలిగేటు పోమీకల్పించాలి ఈ విధంగా కాపాలులేకపోతే దేశం బాగుపడదు. వారికి ఉత్సాహం కలుగదు"

"మన పాయకులు రాసినన్నీ అడిగి, ఇచ్చినదానిలో తృప్తిపడటంలో నుంచి ఘనులు ముందు మద్రాసు శాశ్వతరాజధాని కావాలన్నారు. ఆదిపోయేవరకే కర్నూలుకు మళ్లారు. ఇప్పుడక్కడ 50 

## హైదరాబాదు, విజయవాడ & మద్రాసు స్వాగతం

కవిరాజ్ పండిత గుర్లాదత్తిశర్మ' వైద్య వాచస్పతి, ప్రపంచ ప్రఖ్యాత 'సరస్వతీకల్ప' విక్రేతలైన వారు ఇండియాలో ముఖ్య పట్టణాలకు ప్రతినెల విచ్చేసెదరు

హైదరాబాదు: ప్రతినెల 7 మరి మంది 9 వరకు నిజాయవాడ: ప్రతినెల 10 నుండి 12 వరకు. మద్రాసు: ప్రతినెల 13 నుండి 15 వరకు తుదినిముసంవరకు క్రమం తప్పకుండుటకై వీరు విమానంలో ప్రయాణము చేయుదురు.

సంప్రదింపు ప్రదేశాలు, గంటలు

తాజ్ మహమ్మద్ హోటల్ 88 అక్బర్ పద్దు వీధి వికింద రాబాదు ఫోను 7474 వెలికం హోటల్, సుమతిబిల్డింగ్, గాంధీ నగర్, విజయవాడ ఫోను: 288

అంబాసిడర్ హోటల్, 151, మౌంట్ రోడ్డు, మద్రాసు ఫోన్: 88923

పద్ద ఉ॥ 7-30 నుండి మ॥ 12 30 వరకు సా॥ 4-0 నుండి రా॥ 7 30 వరకు పై షెడ్యూలు గమనించి సలహా పొందండి

"సరస్వతీ కల్ప" వాడండి

శివజ, రత్నములు, ముత్యములు వగైరా తొమ్మిది విలువగల రత్నాలు గలసినది

| | |
|---|---|
| గుండె జబ్బులకు | పిచ్చికి |
| వరములు బలహీనతకు | మూర్ఛకు |
| అజీర్ణ వ్యాధులకు | అతిమూత్రమునకు |
| రక్తవిషములకు | మొలలు, ఉబ్బసం |

శాశ్వతముగా పోవుటకు వాడండి ఆరోగ్యమును చేకూర్చుటానికి దీని కిదియే సాటి

కల్పి బెంగుళూరు, కోయంబత్తూరు, మదురై, ఎర్నాకుళం, అలిప్పే & మంగుళూరు క్యాంపుల అడ్రసులకు, ఉచిత లిట రేదురు వ్రాయండి:-

The Manager NAVRATNA KALPA PHARMACY Juljundur City (India) Grams Navratna Phone 401

## దక్షిణ రైల్వే

### ప్రకటన నోటీసు

మద్రాసు సెంట్రల్ స్టేషన్ మరియు సాల్టుకోటాలు వద్ద పార్శిల్సు డిలివరీ ఎద్దతి

ఇందు వెంట ప్రజల యొక్క నిమిత్తం తెలియపర్చునదేమనగా, 1958 నవంబరు 16 తేదీ నుండి కెడిపోవు వస్తువులన్ను, మ్యాసు పెప్లున్ను, క్రింద వివరింపబడిన స్టేషనులనుండి మద్రాసు సెంట్రలుకు బుక్కు కాబడిన ఫిలిము పార్శిలన్ను తప్ప, మిగతా పార్శిల్సు అన్నియు మద్రాసు సెంట్రలు పేపర్ లాగాక, పాల్టుకోటాలు వందిలి డి కెక్లర్, ఫార్వర్డింగు షెడ్ వద్ద డిలివరీ యివ్వబడును డిలివరీ ఆఫీసు ఆదివారములు మినహా రోజూ ఉ 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేయును.

ఎ సెంట్రల్ రైల్వే - బొంబాయి ఏరియా

1 వాడి బందరీ పార్శిల్స
2 కల్యాణదిని
3 గిర్గాం
4 సెంట్రల్ రైల్వేలోని బొంబాయి టి టి & కల్యాణ్ స్టేషనుల మధ్యనుండు పబ్బాక్ స్టేషనుల్సు

బి తూర్పు రైల్వే కలకత్తా ఏరియా

(1) హౌరా
(2) కలకత్తా చుట్టుపట్టనుండు దిగువ పబ్బాక్ స్టేషనులు

| | |
|---|---|
| 1 లిల్లూహా | 7 వైహతి |
| 2 బల్లీ | 8 కంచరిపారా |
| 3 కొన్నగర్ | 9 అగర్పారా |
| 4 సిరంపూరు | 10 బల్గారియా |
| 5 చంద్రనగూరు | 11 టిటాగర్ |
| 6 బంపబటి | 12 బాబూనగర్ |

(3) కలకత్తాలోని దిగువ సిటీ బుకింగు ఆఫీసులు

1 బుర్రాబజారు 3 దుప్పారోడ్డు
2 కారబాలిస్ వీధి 4 ఎస్ప్లనేడ్ మాన్షన్సు

లిస్టులో చెప్పిన స్టేషనులనుండి రాబడు కెడిపోవు వస్తువులు, సూట్ కేసులు పార్శిల్సు, ఫిలిము బాక్సులు, మద్రాసు సెంట్రలులో డిలివరీ యివ్వబడును మరియు ఇతర స్టేషనుల నుండి బుక్కు కాబడిన పార్శిల్సు మామూలు ప్రకారం మద్రాసు సెంట్రలులో డిలివరీ యివ్వబడును.

మద్రాసు, 28 10 53 } చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు

## ప్రకటన

గుత్తి (అనంతపురం జిల్లా)

లో మా ఆంధ్ర దైనిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ వి హనుమంతాచారిగారిని శ్రీ పి శ్రీకాములు చెట్టిగారిని 8 11-53 నుండి మా ఏజంటుగా నియమించడమైనది

* * *

## కావలెను

కోల్లూరులో (గుంటూరు జిల్లా) మా ఆంధ్ర దైనిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ ఏజంట్ కావలెను.

మేనేజరు, ఆంధ్రపత్రిక

## సాదిక్ మంత్రిపదవీ స్వీకారం

### ఉపమంత్రిగా లడక్ లామా నియామకం

త్రివేండ్రం, నవంబరు 6: జి ఎం సాదిక్ ఇవ్వాళ ముంత్రిపదవి స్వీకరించారు. పదవి రియాసత్ అలుపు చేతి పదవీప్రమాణం చేయించారు. తర్వాత లడక్ లామా కుచక్ బకూలా, అహగుల్లా మీర్ లచే ప్రధాని బక్షీగులాం మహమ్మద్ పదవీప్రమాణాలు చేయించారు మరో ఉపమంత్రిగా నియుక్తుడైన మేజర్ బ్యూరీ సింగ్ దరిమిలా పదవీ స్వీకారం చేస్తారు

## విదేశీ స్థావరాలు కుతంత్రాలకు నెలవులు

### గోవా ప్రజాపార్టీ కార్యదర్శి ప్రకటన

బొంబాయి, నవంబరు 7 భారతదేశంలోని విదేశీ స్థావరాలు దొంగ వ్యాపారానికీ కాక అంతర్జాతీయ కుతంత్రాలకూ సూత్ర చారిత్యానికి కూడా నెలవులుగా వుంటున్నాయని గోవా ప్రజాపార్టీ ప్రధాన కార్యదర్శి జార్జిఫెజ్ అన్నారు

భారతప్రభుత్వం గోవా సరిహద్దున తీవ్రతరచర్యలు తీసుకోవాలనీ, రాజకీయసమస్య పరిష్కారం కావాలంటే ఈ పరిహద్దును మూసివేయడంకూడా అవసరమనీ అయన సూచించారు.

## పాకిస్థాన్-అమెరికా సైనిక ఒప్పందము

### న్యూయార్కు టైమ్సు సూచన

కరాచీ, నవంబరు 6 పాకిస్థాన్ అమెరికాల మ్యూచువల్ సైనిక ఒప్పందం జరిగి అవకాశముగూర్చి ప్రస్తావించే న్యూయార్కు టైమ్సు పత్రిక సంపాదకీయమును పాకిస్థాన్ ప్రభుత్వం పేటిగా త్రి లాంఛనంగా ప్రతికలకు విడుదలచేసింది

పాకిస్థాన్ ప్రభుత్వ దృక్పథానికి అనుగుణంగా వుండే విధ ఆ పత్రికా సంపాదకీయాలను మాత్రమే ప్రభుత్వం పాధారణంగా విడుదలచేస్తూ వుండడం వల్ల ఈవిడుదలకు చాలా ప్రాముఖ్యం వున్నదని రాజ్యాంగ తంత్రజ్ఞులు అంటున్నారు. పాకిస్థాన్ ప్రభుత్వం న్యూయార్కు టైమ్సు సంపాదకీయాలకు చాలా విలువ యిస్తుందని గూడా యీవర్గాలవారు అంటున్నారు.

'పాకిస్థాన్‌తో ఒప్పందము' అనే శీర్షికను న్యూయార్కు టైమ్సు ఈ క్రింది విధంగా వ్రాసింది ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్‌తో మ, ఇతర ప్రభుత్వాధికారులతోను మట్లాడడానికి పాకిస్థాను గవర్నరుజనరలు గులామ్ మహమ్మద్ వచ్చేవారం వాషింగ్టన్ వస్తున్నారు ఈ సంభాషణలు ముఖ్యంగా ఉభయదేశాలయుధ్ధ సైనిక ఒప్పందం చేసుకునే అవకాశంపై కేంద్రీకృతి ఎవుతివని విశ్వసించ బడుతున్నది యుధ్ధప్రాధ్య ప్రాంతీకరణ సంస్థ స్థాపనకు జరిగినకృషి యింతవరకు ఫలించలేదు ప్రస్తుత దశలో బలహీనమైన కొన్ని దేశాలవర్గంతో ఒప్పందం చేసుకోడంకంటె బలిష్ఠమైన దేశం కొదగిన పాకిస్థానువంటి దేశంతో ది పాక్షికమైన యేర్పాటు చేసుకోడం యెక్కువ ప్రయోజనకరంగా వుంటుంది టర్కీతో చేసుకున్నట్లు యిప్పుడు పాకిస్థానుతో సైనికఒప్పందం చేసుకుని ఉత్తర తీర ప్రాంతీయ రక్షణ యేర్పాటు చేయవచ్చు

## ఉన్నత పాఠశాల కొత్తభవనం

మద్రాసు, నవంబరు 7: మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు నిన్న పాయింత్రం శివస్వామయ్యరుపతి ఉన్నత పాఠశాల మైలాపూరులోని కొత్త భవనాలను ప్రారంభించారు విద్యార్థినులు సంపూర్ణ విద్యను నేర్వాలని ముఖ్య మంత్రి అన్నారు

### "పెంపుడు కొడుకు"

ప్రసాద్ ఆరుపిక్చర్సువారి "పెంపుడు కొడుకు" చిత్రం ఈనెల 12 వ తేదీన విడుదల కానున్నదని తెలుస్తున్నది ఈచిత్రంలో పుష్పవల్లి, కుమారి పద్మిని, ప్రసాద్, శ్రీరామమూర్తి, గణేశన్, ఎస్ వి రంగారావు మున్నగువారు నటించారు డైరెక్టరు ప్రసాద్, సంగీతం రాజేశ్వరరావు

## మద్రాస్ పార్క్ ఫెయిర్ ప్రదర్శనలు

మద్రాసు, నవంబరు 7 48 సంవత్సరాల నుంచీ మద్రాసులో జరుగుతున్న పార్క్ ఫెయిర్ విశేషాలు, వస్తు ప్రదర్శన ఈ సం॥ నవంబరు 20 నుంచి జనవరి 17 వ తేదీ వరకూ జరగుతవి ఇందులో మామూలుగా సుప్రసిద్ధులు, హోటళ్ళ పవారిపండేలు కుస్తీలు మొదలైన వన్నీ మామూలుగా జరుగుతవి

ఈ సం॥ విశ్వాహకులు నిన్న జరిపిన విలేకరుల గోష్ఠిలో ఎం ఎం రయ్ గారు ఒక్కటి ఉండి అనేక చోటనుంచి విడబడేట్లుగా వివిధగొంతులతో మాట్లాడే విద్యను ప్రదర్శించారు ఒకబొమ్మను స్ప్రింగులు పెట్టుకుని తల కదలించేటట్లు చేసారు ఇది, ఇంకా ఇతర విశేషాలు ఉండగలవని, నిర్వాహకులు చెపుతున్నారు.

## తూర్పుబెంగాల్ హిందువుల దుస్థితి

### పాక్ రాజ్యాంగపరిషత్తు నిర్ణయంపై శ్రీఛటర్జీ వ్యాఖ్య

న్యూఢిల్లీ, నవంబరు 6 పాకిస్థాన్ మతరాజ్యంగాచేయు పాక్ రాజ్యాంగ పరిషత్తు కృతనిశ్చయమై వున్నటయితే తూర్పు బెంగాలులోని లక్షలాది హిందువులకు గొప్ప ఆపద సంభవిస్తుందని అ భా హిందూమహాసభాధ్యక్షులు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ ఎన్. సి ఛటర్జీ ఈవేళ యిక్కడ హెచ్చరించారు

ముస్లిమేతర సభ్యులు తీవ్రంగాప్రతిఘటించినప్పటికీ పాకిస్థాను ప్రజలకు ఇస్లామ్‌మతి సిద్ధాంతాలను బోధించే సంస్థల నెలకొల్పాలని పాక్ రాజ్యాంగ పరిషత్తు ఇటీవల చేసిన నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ ఛటర్జీగారు ఇలా సుహృద్భావంతో మెలగాలని కోరుతున్న పాకిస్థాన్ ప్రధాని మహమ్మద్ అలీ, ఇతర మంత్రులు తాము ప్రకటిస్తున్న సిద్ధాంతాలను ధైర్యంగా నిలబెట్టుకోవలసివస్తుందు పాకిస్థాన్ మతరాజ్యం కానిస్తున్నారు ఇంగువల ఉత్తరోత్తరా పాకిస్థాను అభివృద్ధి నిరోధకులకు, మతాతీతులకు తీవ్రత అవుతుంది వీరి ఆవేశమే యిదివరలో మహాపద్రవానికి కారణమైంది

భారత ప్రభుత్వం జాగ్రత్తగా, హేతుబద్ధంగా వుండాల్సిన సమయం వచ్చింది కోపదేశమైన ఈ విధానికి అవలంబిస్తే మైనారిటీలు పారసత్వ హక్కుల స్థాయికి అనుభవించే బాధలను, విలక్షణమైన తమ ఎద్దతిలో జీవితం పాగించ జాలరని భారత ప్రభుత్వం పాకిస్థానుకు తెలియజేయాలి పాకిస్థాను ఈ వైఖరి గూర్చి ఇల్లా అన్నారు ప్రజాపాలనా విధానంలో విశ్వాసం కలవారందరు పాక్ రాజ్యాంగ పరిషత్తులోని ప్రతిపక్ష వాయకుల వైఖరిని పరిశీలించాలి పాక్ రాజ్యాంగ విధానంలో యిటువంటి పరతు వుండడం మైనారిటీలపై యుద్ధం ప్రకటించడమేనని ప్రతి హిందువును, ప్రతి భారతీయుడు తిలచకతప్పగు అభ్యుదయ విరోధకమైన ఈ నూతనమును పురస్కరించుకుని అభివృద్ధి విరోధకులైన ముల్లాలు యెంతైనా ఉపద్రవం కలిగించవచ్చు

పాకిస్థానులోని మైనారిటీల మనస్తత్వమును పాక్ రాజ్యాంగ పరిషత్తు గ్రహించ లేదని ఆ సభలో జరిగిన చర్చలవల్ల స్పష్టమవుతున్నది ఇండియా పాకిస్థానులకే అవలంబిస్తే మైనారిటీలను కొంత భూభాగం ప్రత్యేకించాలని లేదా జనాభా మార్పుకోవాలని ఈ దేశ ప్రజలు ఆందోళన చేయాల్సి వస్తుంది"

## లక్నో వైద్యవిద్యార్థి మరణం

లక్నో, నవంబరు 6 గత వారాంతమున యిక్కడ జరిగిన అల్లరులలో తుపాకిగుండు మూలముగా గాయపడిన మెడికల్ కాలేజి రీవ తెరగతి విద్యార్థి శ్రీ జి ఎల్ గౌండర్ ఈ వేళ పాయంత్రం 5 గంటలకు మరణించాడని అధికారిక్యా ప్రకటన వెలువడింది

అంత్యక్రియల ఊరేగింపు ఆరు గంటలకు మెడికల్ కాలేజినుంచి బయలుదేరింది ఈ ఊరేగింపుకు పి ఎస్ పి వాయకుడు త్రిలోక్ సింగు, కమ్యూనిస్టువాయకుడు జోషీ, మెడికల్ కాలేజి సూపరింటెండెంటు శ్రీ ఆర్ కె టాండన్, డా॥ భేరయా, మెడికల్ కాలేజి ఉపాధ్యాయులు, విద్యార్థులూ వాయకత్వం వహించారు.

గౌండర్ మరణవార్త టెలిఫోనులో విని గౌ రాజా మహారాజ్ సింగ్ త్రిలోక్ సింగుతో కలిసి వెంటనే మెడికల్ కాలేజికి వచ్చి ముకుళిత హస్తాలతో గౌండర్‌కు జోహారులు అర్పించారు వందలాది విద్యార్థులు చేతులు జోడించి కళేబరంచుట్టూ తిరిగి జోహార్లు అర్పించారు

తిరువాత ఊరేగింపులోనివారు రెండునిమిషాలు మౌనంగా వుండి శ్మశానికి బయలుదేరారు ఊరేగింపు ఒక మైలుపొడుగు వుంది

## పాకిస్థానులో స్త్రీలకు ప్రత్యేక ప్రాతినిధ్యం

కరాచీ, నవంబరు 6 ప్రజాసభలో స్త్రీలకు 14 స్థానాలను ప్రత్యేకించ పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తువారు నిన్న నిర్ణయించారు రాజ్యసభలో స్త్రీలకు రెండు స్థానాలను యిదివరకే ప్రత్యేకించారు

ఈ ప్రత్యేకింపులో తూర్పు బెంగాలుకు 7 స్థానాలు, పంజాబుకు మూడు స్థానాలు లభిస్తవి తక్కిన రాష్ట్రాలకు ఒక్కొక్క స్థానం లభిస్తుంది

సమయం వచ్చినప్పుడు, ప్రజల వాంఛలకు అనుగుణంగా జమ్మూ, కాశ్మీరుకు ప్రాతినిధ్యం యివ్వడానికి సభవారు నిర్ణయించారు.

జనఘడ్, మాసవదరులు విముక్తి పొందినప్పుడు వాటికి ఇవ్వదగిన ప్రాతినిధ్యమును నిర్ణయించాలని సభవారు నిర్వచించారు

## జనసంఘం ఖండనదినం

కలకత్తా, నవంబరు 6 శ్యామప్రసాద్ ముఖర్జీ మృతిపట్ల ప్రభుత్వ విధానానికి నిరసనగా ఈ 15 వ ఖండన దినం జరపడానికి భారతీయ జనసంఘం నిశ్చయించింది.

## ఫ్రెంచిచిండయాత్రలను భగ్నపరచండి

### వీట్నాం ప్రజలకు వీట్మిన్ సేనాని ఉద్బోధ

పారిస్, నవంబర్ 6 ఉత్తర వీట్నాంలో ఫ్రెంచిచిండయాత్రలను భగ్నపరచవలసిందిగా ప్రజలను కోరుతూ వీట్మిన్ సర్వసేనాని జనరల్ గియాప్ కేడోక్ ప్రకటన చేశారు

ఆ పని సాధించడానికి అయన ఈ క్రింది సూచనలు చేశారు (1) కూటయుద్ధం భాగించి వీట్మిన్ సేనలు అవకాశాలు మున్నప్పుడల్లా శత్రుసేనలను నిర్మూలించాలి (2) ప్రజలంతా తమ రక్షణయేర్పాటును కట్టుదిట్టం చేసుకుని వీట్మిన్ బలాలతో సహకరించాలి (3) ఉత్తరానికి ఫ్రాన్సుసేనలను పంపటానికి వీలు లేకుండా దక్షిణవీట్నాంలోనూ, మధ్యవీట్నాంలోనూ వీట్మిన్ సేనలు దాడులు ఎక్కువ చేయాలి

ప్రస్తుత ఫ్రెంచిచిండయాత్ర విరిష్కం చేయతగినదనీ జనరల్ గియాప్ వీట్నాంప్రజలను హెచ్చరించారు

## సూడాన్ ఎన్నికలలో ఈజిప్టు జోక్యం

### ఈడెన్ ఆరోపణకు ఈజిప్టన్ మంత్రి సమాధానం

కైరో, నవంబరు 6 ఈజిప్టు సూడాన్ ఎన్నికలలో జోక్యం కలిగించుకొంటున్నదని యిటీవల చేసిన ఆరోపణలను బుజువు చేయాలని ఈజిప్టుమంత్రి మేజర్ సాలాహుద్దీన్ బ్రిటిష్ విదేశాంగశాఖ మంత్రి అయిన ఆంథోనీ ఈడెన్‌ను సవాలు చేస్తున్నాడు.

బ్రిటిష్ కామన్సు సభలో ఈడెన్ చేసిన ప్రకటనకు సమాధానమిస్తూ ఎన్నికలలో జోక్యం కలిగించుకుంటున్నది బ్రిటనే వని సులేమాన్ ప్రత్యారోపణ చేశాడు.

బ్రిటిష్‌వారి ద్రవ్యసహాయం పొందుతున్న సమ్మిశ్రిత ప్రాచ్య రేడియో స్టేషను ఈజిప్టుకు కలిసి పోగోరుతున్న మాడానిస్‌కు ప్రతికూలంగా ప్రచారం పాగిస్తున్నదనీ, బ్రిటిషు వాణిజ్య రాయబారి కార్యాలయం ఈజిప్టుకు ప్రతికూలంగా ప్రచారం పాగిస్తున్నదని ఈజిప్టు మంత్రి ఆరోపణ చేశాడు

ఈజిప్టు ఎన్నికలలో జోక్యం కలిగించుకున్నట్లు ఒక్క ఋజువైనా మాపాలని సులేమాన్ ఈడెన్‌ను సవాలు చేస్తున్నాడు

## బ్రిటన్, రష్యాల సంబంధాలు

### ఈడెన్ వివరణ

లండన్, నవంబర్ 6: బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఈడెన్ నిన్న పార్లమెంటులో మాట్లాడుతూ బ్రిటన్ రష్యాల సంబంధాలను వివరించారు బ్రిటిష్ జాతీయులను వివాహాడాడిన హోలియట్ స్త్రీలను రష్యా వదిలి వెళ్లటానికి అనుమతించే సమస్యమీదనూ, విలాస యాత్రికుల రాకపోకలకు పౌరత్వాలు కలగించటాన్ని గురించి ఇంకా ఒప్పందం కుదరలేదని అయన తెలియ చేశాడు

రష్యాలో బ్రిటిష్ రాయబారాలో ద్యోగుల పంచారం పెగల నిర్బంధాలను సడలించటం మొదలైన చర్యలు కొన్ని తీసుకోబడ్డవని అయన అంగీకరించారు

## పశ్చిమ జర్మనీకి అటం విచ్ఛేదక కర్మాగారాలు

### బాన్ ప్రొఫెసర్ ప్రకటన

డెసల్ డార్ఫ్, నవంబరు 6 పశ్చిమజర్మనీకి అణువును భేదించే కర్మాగారాలు వున్నాయని బాన్ విశ్వవిద్యాలయ ప్రొఫెసరు రిగిలర్ ఈ వేళ యిక్కడ శాస్త్రజ్ఞుల సంఘశాఖలో వెల్లడించారు "బిటలో అతి ముఖ్యమైనది హీలియమ్ బర్నర్ విశ్వవిద్యాలయములోని 'సైక్లోట్రాన్' ఈకర్మాగారం 2 కోట ఎలెక్ట్రాన్ వోల్టులను వుత్పత్తి చేసే ఒక సెంట్రాన్ జనీవాలో నిర్మింపబడుతున్నదీ అని ప్రొ॥ రిగిలరు తెలిపాడు.

## ట్రూమన్ హయాంలో ఉద్యోగిపై ఆరోపణ

చికాగో, నవంబరు 6: ట్రూమన్ హయాంలో కోరియాంగళాళ సహాయ కార్యదర్శిగా వుండిన హారీడెక్సటర్ వైట్ హోలియట్ గూఢచారి అని అమెరికా అటార్నీజనరల్ అన్నారు ఫెడరల్ దర్యాప్తు బ్యూరో ఈ విషయం అధ్యక్షుడుకి తెలియజేసినా కూడా వైట్‌ను పదవిలో వుండనిచ్చారనికూడా అయన అన్నారు

ట్రూమన్ దీనిపై వ్యాఖ్యానిస్తూ అటువంటిది జరిగినట్లు తమకు జ్ఞాపకం లేదనీ, వైట్ తప్పుచారి తొక్కినట్లు తెలియగానే అతన్ని లాగి పారేశామనీ అన్నారు రిపబ్లికను ఇటీవలి ఎన్నికల్లో ఓడిపోవటంతో ఏదో విధాన డెమొక్రాటిక్ పార్టీపై దుష్ప్రచారాయత్నాలని ప్రభుత్వం పతిమతి పడుతోందనికూడా అన్నారు.

## మొసాదిక్ కోర్టు మార్షల్ విచారణ

### ఆదివారంనాడు ప్రారంభం

టెహరాన్, నవంబరు 6: పూర్వ ప్రధాని మొసాదిక్ కోరు మార్షల్ విచారణ ఆదివారం మధ్యాహ్నం ఆరంభం కానున్నది మొసాదిక్ స్వయంగా నూరుపేజీల డిఫెన్సు బ్రాసి వుంచినట్లు తెలిసింది

పర్షియా పాను చమురానికి కుట్ర చేశారనే ఆరోపణపై ముగ్గురిని అరెసు చేశారు అక్టోబరు 26 వ తేదీ ఉత్తరం సందర్భంలో చేతిబాంబును విసిరి పాను చమురాలని వీరు పన్నుగడపన్నారట

## చైనా తీరంలో బ్రిటిష్ నౌకపైదాడి

హాంకాంగ్, నవంబర్ 7: ఈ వేళ ఉదయం 9 గంటల ప్రాంతంలో, చైనా ఆగ్నేయ తీరాన అమాయ్ ద్వీపానికి 55 మైళ్ల దూరంలో బ్రిటిష్ రవాణానౌక హైడ్రాలాక్ మీద ఎవరో ఫయింగ్ పోర్టర్సు విమానం ఒకటి 8 బాంబు దాడి చేసిందని బ్రిటిష్ నౌకాదళ కేంద్రం ఇక్కడ ప్రకటించింది అయితే నష్టమేమీ జరగలేదని ఆ ప్రకటన తెలిపింది.

ఈ దాడికి ముందు ఎవరికో యుద్ధనౌక ఒకటి దీనిమీద దాడిచేసినట్లు కూడా ఆ ప్రకటన తెలుపుతున్నది

## చైనాకు ఇండొనేసియా రబ్బరు ఎగుమతి

### అమెరికా ఆందోళన

వాషింగ్టన్, నవంబరు 6 ఎగుమతి చేసే ఇండొనేసియన్ ప్రభుత్వ విధానం అమెరికాకు చాలా ఆందోళన కలిగిస్తున్నదని విదేశాంగ కార్యకలాపాలశాఖ అధికారులు ఈ వేళ తెలిపారు

'యుద్ధసామగ్రిని చైనీస్ కమ్యూనిస్టులకు పంపగూడదని ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానానికి యిది కవలను విరుద్ధము' అని ఒక అధికారి ఉద్ఘాటించారు

'ఐక్యరాజ్య సమితి పట్ల భక్తివిశ్వాసాలు కల ఇండొనేసియా, జనరల్ ఎసెంబ్లీ తీర్మానాన్ని తిరస్కరిస్తుందని ఇండొనేసియన్ ప్రధాని అలీ నవంబరు 11 తేదీన చేసిన ప్రకటనకు ఇది విరుద్ధము. ఇండొనేసియన్ ప్రభుత్వం మాతాత్రంగా తన విధానాన్ని యెందుకు మార్చుకున్నదో బోధపడడం లేదు' అని అధికారులు అన్నారు.

కమ్యూనిస్టు చైనాకు రబ్బరు ఎగుమతి చేసే పంకల్పాన్ని ఇండొనేసియా కొనసాగించేటట్లయితే పరస్పర భిన్నత చట్టం అంతర్గత తిమయిన యుద్ధచట్టం (బాటిల్ ఆక్టు) లోని నిబంధనలను ఇండొనేసియాకు వర్తింపజేసేవిధంగా మైత్రి అమెరికా ఆలోచించాల్సి వుంటుందని ఈ అధికారులు తెలిపారు ఏకమ్యూనిస్టు ప్రాంతానికైనా రబ్బరుతో సహా ఆయుధాలు, మందుగుండు మున్నగు యుద్ధసామగ్రిని పంపే దేశాలకు అమెరికన్ సహాయాన్ని ఆపివేసేయేర్పాటు ఈ బాటల్ ఆక్టులో 'వున్నాయి రబ్బరు, చైనాకు కొనిపంపే కొన్ని యితర వస్తువుల విషయంలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవరు మినహాయింపులు చేసి సహాయాన్ని ఆపుచేసే బట్లయితే అమెరికా భిన్నతకు భంగం కలుగుతుందని నిర్ణయించవచ్చు చైనాకు ఇండొనేసియన్ రబ్బరు ఎగుమతి ఐసెన్‌హోవరు ప్రభుత్వానికి కష్టమైన సమస్య అవుతుందని వీరు తెలుపుతున్నారు కొంతికాలం క్రిందట కమ్యూనిస్టులతో రబ్బరు ఎగుమతికి కంట్రాక్టు చేసుకున్నందుకుగాను సింహళానికి చేసే సహాయాన్ని అమెరికా ఆపివేసింది

## లేబర్ పార్టీ

లండన్, నవంబరు 6 బ్రిటిష్ లేబర్ పార్టీ ఛాయా మంత్రిమండలికి జాతీయ వాయకుడు టెగాన్ ఎన్నికైనాడు పార్లమెంటులో లేబర్ పార్టీ ఏయేవిధంగా వ్యవహరించాలో మంత్రిమండలి వాయకుడు అట్లీకి సలహాలిస్తుంది.

## ప్రపంచ కార్మిక సంస్థలో రష్యా చేరిక

లండన్, నవంబరు 6: ప్రపంచ కార్మిక సంస్థలో చేరి రష్యా నిశ్చయించిందని బెర్నీలోని సోవియట్ ప్రతినిధి ప్రకటించారు డైరెక్టరు జనరల్‌కి లేఖ వ్రాశారు ఇన్నాళ్ళుగా రష్యా ఇందులో చేరలేదు ఈ సంస్థలో కార్మికులకు ప్రాతినిధ్యం ఎక్కువ చేయడం అవసరమని తాము భావిస్తున్నట్లు కూడా రష్యా తిరస్కరణ ఆ ఉత్తరంలో తెలుపబడింది

## కీరపండరీ క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు

కృష్ణాజిల్లా చిలకలూరిపేట కీరపండరీ క్షేత్రంలో కార్తీకశుద్ధ దశమి సోమవారం మొదలు పూర్ణిమ శుక్రవారం వరకు శ్రీ పాండురంగ స్వామి వారి బ్రహ్మోత్సవములు యథావిధిగా జరగునని, ప్రతిదినము హరికథాకాలక్షేపములు ఉండవని, భక్తనారసింహంగారు తెలుపుతున్నారు.

# క్రీడారంగం

## యూనివర్సిటీల వాలీబాల్ తొలిపోటీలో ఆంధ్ర గెలుపు

టిటిపండ్రం, నవంబరు 7 ఈ వేళ ఇక్కడ ప్రారంభమయిన సౌత్ జోన్ యూనివర్సిటీల వాలీబాల్ పోటీలో ఆంధ్రా యూనివర్సిటీ జటు తొలి పోటీలో గుజరాత్ యూనివర్సిటి జట్టును ఓడించింది (15-9, 15 9)

రేపు తిరువాన్కూరు, మద్రాసుల మధ్య పోటీజరుగుతుంది.

## భారత ఫుట్‌బాల్ సంఘంపై హైకోర్టులో దావా

కలకత్తా, నవంబరు 6: పాకిస్థాన్ ఆటగాళ్ళయిన నయాజ్ అలీ, మహమ్మద్ ఫకీరు ఇండియా ఫుట్ బాల్ పోటీలకు అడ్డురాదని అంతర్జాతీయ అధికారం తాత్కాలికంగా భారత ఫుట్ బాల్ సంఘానికి లేకుండా కలకత్తా హైకోర్టు నేడు ఇంజంక్షన్ యిచ్చింది నోగడి యీ సంఘం పరిగణన 8 సం॥ ల పాటు రద్దుచేసిన తూర్పు బెంగాల్ కోరికమీద ఈ ఇంజంక్షన్ ఇవ్వబడ్డది

## రేడియో

### సోమవారం, నవంబర్ 9

విజయవాడ

ఉ॥ 6-55 ప్రాతఃకాలం 7 0 తెలుగువార్తలు 7-15 మద్రాసు (బి) వరకు 7 30 మద్రాసువరకు 8-0 ఆంగ్లమున వార్తలు 12-30 మధ్యమిక పాఠశాలల విద్యార్థులకు 1-0 మద్రాసు (బి) వరకు 1-30 మద్రాసు (ఎ) వరకు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగువార్తలు 2-0 మద్రాసు (బి) వరకు 2 15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం 4-0 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకార్యక్రమం

సా॥ 5-30 ఎస్ జవార్లకరావు 6-0 సంగీతశిక్షణ 6 15 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6-20 వాద్యబృందం 6-30 గ్రామస్థులకార్యక్రమం 7-30 కల్పలతి (రే) 7-45 ఆంధ్ర రంగస్థలము (ప్రసంగం) బందా కనకలింగేశ్వరరావు 8-0 అపురూప కీర్తనలు విలయ విద్వాంసుడు 8 15 చిలకలూడి వెంకటేశ్వరశర్మ 9-0 ఆంగ్లమున వార్తలు 9 15 వివాహాలు (ఆంగ్లలో చర్చ)

మద్రాసు (ఎ)

ఉ॥ 6 55 ప్రాతఃగీతం 7-0 వాద్యసమ్మేళనం 7-15 తిరుమలమున వార్తలు 7-30 అర్ మహాలక్ష్మి (గాత్రం) 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మధ్యమిక పాఠశాలల విద్యార్థులకు (తమిళం) 1 మహిళా మండలి (తమిళం) 1 30 గీతమంజరి (రే) 1 40 హిందీలో వార్తలు 1-50 గీతమాలిక (రే) 2 తమిళమున వార్తలు 2 10 మద్రాసు (బి) వరకు, 2/15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం 4 ప్రాథమిక పాఠశాలావిద్యార్థుల కార్యక్రమం (తమిళం)

సా॥ 5-30 గంధర్వకోకిల యస్ కృష్ణమూర్తి (గాత్రం) 6 ఆంగ్లమున వార్తలు 6 20 ఎస్ వి పార్థసారథి వీణ 7 అనంతభారతి దళమువారి కీర్తనలు, 7-15 తమిళమున వార్తలు, 7-30 ప్రశ్నోత్తర సమాధానం (ఆంగ్లం) 7 30 గీతాంజలి 8-0 మద్రాసు (బి) వరకు 8-30 ఎస్ ప్రభాకర్ 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీపాఠము (తమిళం) 9 30 మద్రాసు (బి) వరకు

మద్రాసు (బి)

ఉ॥ 6-55 మద్రాసు (ఎ) వరకు 7 తెలుగువార్తలు 7-15 ఉదయగానము (రే) 7-30 మద్రాసు (ఎ) వరకు

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1-0 గీతమాలిక (రే) 1-30 ఆంగ్లమున వార్తలు 1 40 గానమంజరి (రే) 1-50 తెలుగువార్తలు 2 క్లారినెట్ వినయవిద్వాంసుడు 2 15 మద్రాసు (ఎ) వరకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, 4 30 మద్రాసు (ఎ) వరకు,

సా॥ 5-30 మద్రాసు (ఎ) వరకు, 6 15 సాయంసంగీతం (రే) 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగువార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జంత్రి సమ్మేళనం, 7 45 భిరణకార్యంగళు (తమిళప్రసంగం) 8 ఎస్ లలిత (గాత్రం) 8-30 మద్రాసు (ఎ) వరకు, 9-15 కలపైనా (వాటిక) 9 30 ఎస్ రాధాకృష్ణయ్య వాయకుడు క్లారినెట్.

హైదరాబాద్

ఉ 6 55 ప్రభాతగీతి (రే) 7 తెలుగ